ఉపాధి హామీ కూలిని రూ.400కు పెంచుతాం



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉపాధి హామీ కూలిని రూ.400కు పెంచుతామని పీసీసీ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.శ్రీనివాస్ అన్నారు. నారాయణఖేడ్ మండలంలోని తుర్కపల్లి, రుద్రారం గ్రామాలలో గురువారం ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ చట్టాన్ని బీజేపీ, బీఆర్ఎ స్‌లు నిర్వీర్యం చేశాయన్నారు. రానున్న రోజుల్లో ఉపాధి హామీ కూలీలకు జీవిత బీమా, అలాగే రోజువారీ వేతనం రూ.400కు పెంచుతామన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వినోద్ పాటిల్, మాజీ ఎంపీటీసీ దత్తు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ కుమార్, రఘు నాథ్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త కుప్పలో పసికందు..



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని దోమడుగు కాలనీ నల్లపోచమ్మ దేవాలయం రహదారి పక్కన ఉన్న చెత్తకుప్పలో ఓ పసికందును గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్లారు. గమనించిన స్థానికులు తాజా మాజీ సర్పంచ్ అభిశెట్టి రాజశేఖర్ దృష్టికి వెళ్లారు. ఆయన వెంటనే స్పందించి మాట్లాడుతూ.. ఇంత ఘోరానికి ఒడికట్టిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. కాగా ఘటనా స్థలానికి వైద్యులు వచ్చి పరిశీలించగా.. ఆ పసికందు అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. ఆశా, అంగన్వాడీ నిర్వాహకులు తమ లిస్ట్‌లో ఉన్నవారు కాదని ధృవీకరించడంతో.. గుర్తు తెలియని వ్యక్తులు ఈ దారుణానికి పాల్పడినట్టు తేలింది. దాంతో పంచాయతీ కార్యదర్శి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతి చెందిన పసికందును గ్రామ పంచాయతీ సిబ్బందితో ఖననం చేయించారు.

తాగుడుకు బానిసై.. కన్నతండ్రిని కడతేర్చిన తనయుడు



నవతెలంగాణ-దౌల్తాబాద్

తాగుడుకు బానిసైన ఓ వ్యక్తి.. తాగడానికి డబ్బులు ఇవ్వలేదని కన్న తండ్రినే హతమార్చాడు. ఈ ఘటన మండల పరిధిలోని హైమద్‌నగర్ గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పఠాన్ ఫారూఖ్ తాగుడుకు బానిసై.. డబ్బులు ఇవ్వాలంటూ నిత్యం తల్లిదండ్రులను వేధించేవాడు. ఈ క్రమంలోనే బుధవారం అర్ధరాత్రి తాగడానికి డబ్బు ఇవ్వాలంటూ తండ్రి వలీఖాన్(60)ని వేధించసాగాడు. దాంతో ఆయన కోపంతో నిరాకరించగా వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి లోనైన ఫారూఖ్.. కత్తితో వలీఖాన్ ఎడమ భుజం కింది పక్కటెముకల్లో పొడిచాడు. దాంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శ్రీరామ్ ప్రేమ్‌దీప్ తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కి తరలించారు.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ..

గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి హైమత్‌నగర్‌లో ఘటనా స్థలాన్ని పరిశీలించి.. హత్యకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు గజ్వేల్ సీఐ లతీఫ్, స్థానిక ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్‌తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించాలి.. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి



నవతెలంగాణ-కొండాపూర్

కేంద్రంలోని బీజేపీని ఓడిస్తేనే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని.. మతోన్మాదుల చెర నుంచి దేశాన్ని విముక్తి చేసుకోగలమని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. నరసింహులు అన్నారు. కాగా పదేండ్ల బీజేపీ మోసాలపై సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ప్రచురించిన బులిటెన్‌ను గంగారం గ్రామంలో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ... బీజేపీ కబంధహస్తాల్లో బందీగా ఉన్న దేశాన్ని కాపాడుకోవాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. మోడీ పదేండ్ల పాలనలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకికవాదం, సమాఖ్య వ్యవస్థలకు ప్రమాదం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా ఇండియా కూటమి భాగస్వాములైన కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కే.రాజయ్య, బాబురావు, అనిల్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నది కాంగ్రెస్సే..



నవతెలంగాణ-జహీరాబాద్

ఎప్పుడైనా నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తున్నది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఉజ్వల్ రెడ్డి అన్నారు. చిరాక్‌పల్లి గ్రామ పరిధిలో ఉపాధి హామీ కూలీలతో ఫిలిం డెవలప్మెంట్ సంస్థ చైర్మన్ గిరిధర్‌రెడ్డితో కలిసి గురువారం మాట్లాడారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని కాలరాసి.. వంద రోజుల నుండి 50 రోజులకు కుదించిందన్నారు. దాంతో నిరుపేద ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. నిరుపేద ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యం కనుక తమ ప్రభుత్వ సంక్షేమానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ పథకం 100 రోజులు కావాలంటే జహీరాబాద్‌లో సురేష్ షెట్కర్‌ను గెలిపించాల న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, రాజు, రాములు, చంద్రకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సొంతగూటికి గిరిజన సోదరులు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్


నారాయణఖేడ్ మండలం కె చాప్ట గ్రామపంచాయతీ దుర్గమ్మ తాండాకు చెందిన గిరిజన సోదరులు బుధవారం కాంగ్రెస్‌లో చేరగా.. గురువారం తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి బీఆర్ఎస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు మాయమాటలు.. చెప్పి గుడి కట్టిస్తామంటూ బలవంతంగా కాంగ్రెస్‌లో చేర్చుకున్నారన్నారు. అలాంటి మాయమాటలు నమ్మి కార్యకర్తలు పార్టీలు మారొద్దన్నారు. చేరిన వారిలో దేవుల నాయక్, మన్‌సింగ్, తుకారం, గణపతి, చందర్, రాములు, నారాయణ, శంకర్, మాన్సింగ్, సూర్య నాయక్, అనిల్, శంకర్ నాయక్, రవి నాయక్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సంగప్ప గారు, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

నర్సాపూర్ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు




నవతెలంగాణ-ఐడీఏబొల్లారం


నర్సాపూర్ పట్టణంలో గురువారం నిర్వహించిన ఆల్ ఇండియా నేషనల్ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ జనజాతర సభకు బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రాష్ట్ర నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, పార్టీ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. దాదాపు 2000 మంది కార్యకర్తలతో ఏర్పాటు చేసిన బస్సుల ను కౌన్సిలర్ చంద్రారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల ర్ గోపాలమ్మ, చంద్రయ్య, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, స్థానిక నాయకులు లక్ష్మా రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మునీర్, సంపత్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మహేందర్ రెడ్డి, కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, రమణయ్య చంద్రారెడ్డి, రాజ్ గోపాల్, మాజీ ఎంపీటీసీ రాజు, పరుశురామ్, పాండు, చక్రపాణి, నర్సింహారాజు, తహీర్, శ్రీను, వెంకటయ్య, లక్ష్మన్, భాస్కర్, దిగంబర్, బషీర్, రఫీ, ఇమ్రాన్, ప్రవీణ్, మోజెష్, సోహెల్, నవీన్, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



జనజాతర సభకు పార్టీ సీనియర్ నేత, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ పలు అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయ కులు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



జిన్నారం : మండలం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎంపీపీ అధ్యక్షులు దమ్ము గౌని రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గంగు రమేష్ జిన్నారం బ్లాక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, వడ్డే కృష్ణ ,జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మధారం కళాలి రాజు,గడ్డపోతారం ఎంపీటీసీ జానా బాయ్, మాజీ సర్పంచులు ఎంపీ అశోక్ , నీరుడి శ్రీనివాస్, జింకల శివరాజ్ , ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు.



గుమ్మడిదల : మండలంలోని అన్నారం, దోమడుగు, బొంతపల్లి, వీరన్న గూడెం, గుమ్మడిదల, మంబా పూర్, నల్లవల్లి, కొత్తపల్లి, నాగిరెడ్డి గూడెం, అనంతారం, కానుకుంట, రాంరెడ్డి బాయ్, తదితర గ్రామాల నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు ఆధ్వర్యంలోజనజాతర సభకు తరలివెళ్లారు.

అబద్ధాల ప్రచారంతో అధికారంలోకి రావడానికి కుట్ర

- రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాటలకు పొంతనే లేదు
- కాంగ్రెస్ పార్టీ తీరును ప్రజలు గ్రహించాలి
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ-జహీరాబాద్

అబద్ధాలను ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చేందుకు కుట్ర చేస్తున్నదని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని జాతీయ రహదారి 65 పై కుమారు హెూటల్ వద్ద గురువారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీ నాయకులతో కలిసిపోయి.. పైకి మాత్రం బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనంటూ ప్రచారం చేస్తూ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. ఈ కుట్రను తిప్పికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. శాసనసభలో, పార్లమెంటులో ప్రజల పక్షాన పోరాడే బీఆర్ఎస్‌కు తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్షంలో పోరాడుతామన్నారు. ముఖ్యమంత్రి ఒక్క హామీ కూడా నెరవేర్చనందున ఆయనపై ఏ కోర్టులో కేసు వేయాలో ప్రజలే చెప్పాలన్నారు. పదేండ్ల తమ పాలనలో మైనారిటీలకు సమానమైన ప్రాధాన్యతను ఇచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. మైనార్టీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఒక్క మైనార్టీ కూడా మంత్రి పదవి ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయాన ఆర్ఎస్ఎస్ కుటుంబం నుండి వచ్చాడని.. ఆ విషయాన్ని మైనార్టీలు గ్రహించాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ , ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, టిఆర్ఎస్ మైనారిటీ రాష్ట్ర నాయకులు ఖీజర్ యా ఫై , మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై నరోత్తం, షేక్ ఫరీద్, మహమ్మద్ తంజీమ్, అబ్దుల్లా, నామ రవి కిరణ్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీ బంధిఖానా నుంచి దేశాన్ని విముక్తి చేద్దాం'

బుక్ లెట్ విడుదల



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక్ భవన్‌లో 'బీజేపీ బందిఖాన నుంచి దేశాన్ని విముక్తి చేద్దాం' ఎన్నికల బుక్‌లెట్‌ను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ నుంచి దేశాన్ని విముక్తి చేయాలని ప్రజలను కోరారు. కార్పొరేట్ శక్తులతో జతకట్టిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఓడిస్తేనే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోగలమలని, మతోన్మాద కార్పొరేట్ విధానాల వల్ల బీజేపీ పట్ల దేశ వ్యాప్తంగా వ్యతిరేకత పెరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం ఏం అభివృద్ధి చేయలేదు కాబట్టే.. మతరాజకీయాలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకికవాదం, సమాఖ్య వ్యవస్థలకు పెనుప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అండతో దేశ, విదేశీ బడా కార్పొరేట్లు లక్షల కోట్ల రూపాయలను కొల్లగొట్టారన్నారు. ప్రజాస్వామ్యం కలిగిన మన దేశంలో నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలన్నారు. గతంలో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రజలు పోరాడారని గుర్తు చేశారు. పదేళ్ల మోడీ పాలన అప్రకటిత ఎమర్జెన్సీని, నయా ఫాసిజాన్ని తలపిస్తోందన్నారు. పీకల్లోతు అవినీతి, అక్రమాల్లో కూరుకుపోయిన బీజేపీ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికలలో ఇంటికే సాగనంపాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమి వేదికలో భాగస్వామ్యమైన కాంగ్రెస్‌కు ఓటేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పి.పాండురంగారెడ్డి, నాగేశ్వరరావు, ప్రసాద్, శ్రీనివాస్, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక బీజేపీని ఓడించాలి





నవతెలంగాణ-జోగిపేట, పుల్కల్

కార్మిక కర్షక, ప్రజా వ్యతిరేక బీజేపీని పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు సాయిలు పిలుపునిచ్చారు. ఇండియా కూటమి అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. జోగిపేట అలాగే చౌటకూర్ మండల పరిధిలోని వెంకట కిష్టాపూర్, లింగంపల్లి, శివంపేట గ్రామాల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడు తూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గత పదేండ్ల కాలంలో రైతులకు, కార్మికులకు, ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పెట్రోల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరిచారని మండిపడ్డారు. ఇతర దేశాల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతీ ఒక్కరి అకౌంట్లో రూ.15 లక్షలు వేస్తామని చెప్పి పదేండ్లు దాటినా.. ఏ ఒక్కరి అకౌంట్‌లో ఒక్క రూపాయి కూడా వేయలేదని దుయ్యబట్టారు. అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రభుత్వ పరం చేస్తూ.. పెట్టుబడి దారుల జపం చేస్తున్నదన్నారు. కుల, మత రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య చిచ్చులు పెట్టాలని చూస్తున్నదన్నారు. కాబట్టి మతోన్మాద బీజేపీకి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. జహీరాబాద్ పార్లమెంట్‌కు సంబంధించి ఇండియా కూటమి అభ్యర్థి సురేష్ షెట్కర్ భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) డివిజన్ నాయకులు విద్యాసాగర్, మండల ప్రధాన కార్యదర్శి నాగభూషణం, నాయకులు సురేష్, సాయి బాబా, రాములు, రాజు, ప్రభాకర్, శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి, మల్లికార్జున్ గౌడ్, మోహన్‌రెడ్డి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' ఉండాలంటే.. కేంద్రంలో బీజేపీ ఓడాలి



నవతెలంగాణ-కొండాపూర్

ఉపాధి హామీ చట్టం ఇలాగే కొనసాగాలంటే.. కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఓడిపోవాలని.. అప్పుడే ఆ చట్టానికి రక్షణ ఉంటుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నర్సిములు అన్నారు. ఆ సంఘం కొండాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో గంగారం, తేర్‌పోల్, మందాపూర్ గ్రామాల్లోని ఉపాధి హామీ పని ప్రదేశాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీని నిర్వీర్యం చేయడం కోసం శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నదని ఆరోపించారు. ఉపాధి హామీని నిర్వీర్యం చేయడమంటే.. పేదల నోటికాడి కూడు లాక్కోవడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క పని చేసిన 15రోజుల్లోగా డబ్బులు ఇవ్వాలని చట్టం చెబుతున్నా.. 2 నెలలైనా కూలీలకు డబ్బులు ఇవ్వడం లేదన్నారు. పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీళ్లు కచ్చితంగా ఉంచాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలిని రూ.800కు పెంచాలని, ఏడాదికి 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలో జియో ట్యాగింగ్ వ్యవస్థను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కె.రాజయ్య, బాబురావు, అనిల్, శేఖర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్, నర్సింలు,ప్రభాకర్,చంద్రం, మహమ్మద్ రఫీ, రమేష్, విష్ణు, రాజు,హనుమంత్ రెడ్డి, కిరణ్, మైనార్టీ ప్రెసిడెంట్ జలియన్ ఫసా పాల్గొన్నారు.

సీఎం, పోలీసు యంత్రాంగంపై కేసీఆర్ వ్యాఖ్యలు సిగ్గుచేటు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పోలీసు యంత్రాంగంపైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో భాగంగా పటాన్‌చెరు పట్టణంలో గురువారం జరిగిన కార్నర్ మీటింగ్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ.. ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పైన అనుచిత వాక్యలు చేయటం సిగ్గుచేటన్నారు. బిల్డర్ నుంచి స్క్వేర్ ఫీట్‌కు లెక్క వసూలు చేస్తున్నాడని చెప్పడం అత్యంత దుర్మార్గమన్నారు. కొల్లూరులో 16,500 డబుల్ బెడ్రూమ్ ఇల్లు కట్టించి ఇచ్చామని కేసీఆర్ చెప్పడం.. పటాన్‌చెరు నియోజకవర్గంలోని నిరుపేదలను అవహేళన చేయడమేనన్నారు. ఆ ఇండ్లలో సగానికి శాతం బీఆర్ఎస్ కార్యకర్తలకు, బినామీ నాయకులకు అమ్ముకున్నారు తప్పా.. నిరుపేదలకు ఇవ్వలేదని ఆరోపించారు. పోలీసు అధికారులపై వ్యాఖ్యలు చేయటమంటే పోలీసు యంత్రాంగాన్ని వారి మనస్సును కించపరిచినట్టే అన్నారు. పోలీసు యంత్రాంగం పై చేసిన వ్యాఖ్యలను కేసీఆర్ వెంటనే ఉపసంహరించుకోవాలని.. బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ప్రచారంలో మాజీ జెడ్పీటీసీ మాణిక్యం, యెట్టయ్య, మతీన్, రవి ముదిరాజ్, అతిక్ యువరాజ్, చావ్వ ప్రవీణ్, హమీద్, అశం వెంకటేష్ ముదిరాజ్, అబ్దుల్లా, రాజు పాల్గొన్నారు.

ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే లక్ష్యం



నవతెలంగాణ-సంగారెడ్డి

ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా పనిచేయాలని పోలీస్ సిబ్బందికి ఎస్పీ రూపేష్ కుమార్ సూచించారు. ఈ మేరకు గురువారం జిల్లా పోలీసు అధికారులు, రూట్ మొబైలు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలింగ్ ముగియడానికి ముందు 72 అండ్ 48 గంటల పాటు పాటించాల్సిన ఎన్నికల ప్రవర్తనా, నియమావళి గురించి క్షుణ్ణంగా వివరించారు. హెచ్‌ఓపి ఎన్నికల ప్రశాంత నిర్వహణకు ఎస్ఓపి(స్టాండెడ్ ఆపరేషన్ ప్లాన్) గురించి ఎస్‌హెచ్ఓలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధుల్లో సిబ్బంది ఎవ్వరూ కూడా అలసత్వం చూపొద్దని.. ఎన్నికల నిర్వహణ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఏ చిన్న సంఘటన జరగడానికి ఆస్కారం ఉన్నా.. వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. రూట్ మొబైలు అధికారులు డీఆర్సీ సెంటర్ నుండి ఈవీఎంలు తీసుకున్న నుండి పోలింగ్ స్టేషన్‌కు వెళ్ళే వరకు.. పోలింగ్ అనంతరం తిరిగి డీఆర్సీ సెంటర్ కు చేరేవరకు ఎట్టి పరిస్తితుల్లోనూ ఈవీఎంలను వదిలి వెళ్లొద్దన్నారు. గత ఎన్నికల్లో అల్లర్లు సృష్టించిన వారిపై ప్రత్యేక నిఘా వుంచాలన్నారు. పోలింగ్ ముగియడానికి ముందు 48 గంటలపాటు తమ తమ ఏరియాల్లో గల వైన్ షాప్స్, లేట్ నైట్ దాబాలు క్లోజ్ చేయించాలని, క్యాంపెనింగ్ వెహికల్స్ తిరగకుండా చూసుకోవాలని, పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్ల దూరం వరకు రాజకీయ పార్టీలకు సంబంధించిన హెూర్డింగ్స్, ఫ్లెక్సీలు, బ్యానర్లు లేకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు తమ కాన్స్టెన్సీలో ఉండడానికి వీలు లేదని, అందుకుగాను తమ ఏరియాలో గల రెస్టారెంట్స్, లాడ్జీలను చెక్ చేయాలని సూచించారు. ఎన్నికలను ప్రభావితం చేసే ఎలాంటివి కూడా అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ అధికారులకు సూచించారు.

విధులను శ్రద్ధతో నిర్వహించాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

'నీ విద్యుక్త ధర్మాన్ని నిర్వహించడానికి నీకు అధికారం ఉన్నది. కానీ కర్మఫలంతో కాదు. నీ కర్మఫలాలకు నీవే కారణం అని ఎన్నడూ భావించకు, అలాగే నీ విధిని నిర్వర్తించకపోవడంలో ఆసక్తిని చూపించకు' అని భగవద్గీతను ఉటంకిస్తూ హరే కృష్ణకు చెందిన స్వామి రాఘవేంద్ర ప్రభు అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో పనిచేస్తున్న ఉత్తమ సహాయక, అనుబంధ ఉద్యోగుల సేవలను ప్రశంసించడమే కాకుండా, వారికి అవార్డులిచ్చి ప్రోత్సహించేందుకు గాను డైరెక్టరేట్ ఆఫ్ హాస్పిటాలిటీ వారు గురువారం 'ముదిత' పేరిట చిరుద్యోగుల ఆనందం, శ్రేయస్సును కాంక్షిస్తూ వేడుక నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్వామి రాఘవేంద్ర మాట్లాడుతూ.. యాజమాన్యం ద్వారా సంక్రమించిన అధికారాలకు లోబడి ఉద్యోగుల విధులను వందశాతం శ్రద్ధతో, ఆసక్తితో నిర్వహించాలన్నారు. గీతం సహెూద్యోగుల విజయాలను స్మరించుకోవడానికి, జట్టు నిర్మాణం, ధైర్యాన్ని పెంపొందించడానికి ఒక వేదికగా ఈ వేడుక ఉపయోగపడింది. డైరెక్ట రేట్ ఆఫ్ హాస్పిటాలిటీ, ఆడియో విజువల్ సిబ్బంది, సెక్యూరిటీతో పాటు: క్యాట్స్, ప్రాజెక్ట్స్ బృందాల సభ్యులు ఈ ఉత్సవాల నిర్వహణ, అమలులో చురుకుగా పాల్గొన్నారు. వివిధ విభాగాలలో అత్యుత్తమ సేవలు అందించిన వారిని గుర్తించి, వారికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను ఇచ్చి సత్కరించారు. అత్యుత్తమ ప్రదర్శన, సుదీర్ఘ సేవ, వెలుగులోకి రాని నాయకులను గుర్తించి, అవార్డులను ప్రదానం చేశారు. గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, క్యాంపస్ లెఫ్ట్ డీన్ డాక్టర్ బాల కుమార్ గురునాథ్ మూర్తి, హాస్పిటిలిటీ డైరెక్టర్ హేమంత్ బగ్గా రదితరులు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా వివిధ బృందాలు ప్రదర్శించిన నృత్యం, గానం, నాటకం, స్కిట్లతో సహా సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అల రించడమే గాక, వారి చప్పట్లతో ఆడిటోరియం మార్మోగింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ముఖ్యాంశాలు, విజయాలను తెలియజేసే వార్షిక నివేదికను వీడియో రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి, విజయవంతం కావడానికి సహకరించిన వారందరికీ హాస్పిటాలిటీ డిప్యూటీ డైరెక్టర్ అంబికా ఫిలిప్ కృతజ్ఞతలు తెలియజేశారు.

కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఈనెల 13న ఎన్నికల సందర్భంగా వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో పరమేశ్వరకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.మల్లేష్, జి.సాయిలు మాట్లాడుతూ.. ఈనెల 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలందరూ పాల్గొనేలా రాష్ట్ర ప్రభుత్వం 23-3-2024న జీవో ఆర్టీ నెంబర్ 22 పేరుతో ఎన్నికల రోజు వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించిం దన్నారు. ఈనెల రెండో తేదీన రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాణి కుముదిని పేరుతో ఇచ్చిన మెమోలో పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే హాలిడే వర్తిస్తుందని పేర్కొనడం గందరగోళానికి దారితీసిందన్నారు. పోలింగ్ రోజు ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మధ్యలో ఉన్న షిఫ్ట్ కార్మికులకు మాత్రమే హాలిడే వర్తిస్తే మొత్తం కార్మికులు ఓటు హక్కు వినియోగించుకోవడం సాధ్యం కాదన్నారు. దానిని బూచీగా చూపించి ఎంఆర్ఎఫ్ కంపెనీ లాంటి యాజమాన్యాలు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల మధ్య షిఫ్ట్ కార్మికులకు మాత్రమే సెలవు వర్తిస్తుందని మిగతా షిఫ్ట్ కార్మికులు యధాతధంగా విధులకు హాజరు కావాలని నోటీసులు వేస్తూ కార్మికులను బెదిరిస్తున్నారన్నారు. గతంలో ఎన్నికల సందర్భంగా అన్ని షిఫ్ట్ కార్మికులకు పూర్తి రోజు సెలవు అమలు చేశారన్నారు. కాబట్టి ఎన్నికల అధికారిగా, జిల్లా కలెక్టర్గా జోక్యం చేసుకొని కార్మికులు ఎక్కువ సంఖ్యలో ఓటింగ్లో పాల్గొనేలా 13 న పూర్తి సెలవు రోజు సెలవు అమలు చేయాలని కోరారు.

విద్యాశాఖ కమిషనర్‌పై చర్య తీసుకోవాలి



నవతెలంగాణ-జహీరాబాద్

ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన, ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వివాదం పరిష్కారం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖ కమీషనర్‌ను ఆ బాధ్యతల నుంచి తొలగించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యులు శ్యామ్, సువర్ణ , సంగారెడ్డి జిల్లా కార్యదర్శులు సమీయొద్దీన్, జగన్ మోహన్, సిరాజుద్దీన్, ముకుంద డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ డివిజన్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత సెప్టెంబర్లో అర్థాంతరంగా నిలిచిపోయిన పదోన్నతులు కొనసాగింపుకు ఆటంకంగా ఉన్న టెట్‌పై ఎన్సీటిఈ వివరణ తీసుకోవాలని పలుమార్లు విజ్ఞప్తి చేయగా.. గత ఫిబ్రవరిలో క్లారిఫికేషన్ కోసం లేఖ రాసి దానిని రహస్యంగా ఉంచారన్నారు. అయితే ప్రధానోపాధ్యాయులకు వారు పనిచేస్తున్న పాఠశాలల స్థాయిలో మారులేనప్పుడు పదోన్నతులకు టెట్ అవసరం లేదని పేర్కొంటూ ఏప్రిల్ 8న ఎన్సీటిఈ వచ్చిన వివరణ లేఖ ఇచ్చినప్పటికీ.. దానిని కమిషనర్ బహిర్గతం చేయకుండా ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. అంతేకాకుండా అందరినీ టెట్‌కు దరఖాస్తు చేయించటం ద్వారా లక్షల రూపాయిలు వృథా చేయించారని మండిపడ్డారు. మరోపక్క గత మూడేండ్లుగా కమిషనర్ పనితీరు బాగా లేదని, ఉపాధ్యాయులు, సంఘాలు చివరికి ప్రజా ప్రతినిధులతో సైతం సరిగా వ్యవహరించటం లేదని, విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించటంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఎన్నికలు ముగిసేలోగా ఎన్సీటిఈ నుండి మరికొన్ని అంశాలపై వివరణ తీసుకుని ఉపాధ్యా యుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్‌కుమార్, ఝరాసంగం, న్యాల్కల్, జహీరా బాద్, మొగుడంపల్లి, రాయకోడ్, కోహీర్, మండలాల అధ్యక్ష ప్రధా న కార్యదర్శులు, విఠల్, విజయ్‌కుమార్, గంగ మోహ న్, వెంకటేశ్వర్లు, బద్రొద్దీన్, యాదయ్య, శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-జోగిపేట

జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అందోల్-జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. గురువారం 17,15 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అమలవుతున్న 6 గ్యారెంటీ పథకాలే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు.10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎలాంటి ఉపయోగం జరగలేదన్నారు. ఆందోల్-జోగిపేట మున్సిపల్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, దుర్గేశ్, చందర్, కోఆప్షన్ సభ్యులు అల్లే శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి డిజి. వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు పట్లోల్ల.ప్రవీణ్,చిట్యాల మధు, శరత్ బాబు, చింతకుంట శివ, నాగయ్య, రాజశేఖర్, రఘు, అశోక్, సత్యం, సతీష్, కృష్ణ, గోహేర్, రాధాకృష్ణ, తేజ, యాదయ్య,అబ్బాస్ అలీ, జీషాన్,ఖాజా, అత్తార్, చోటుఖాన్, లక్ష్మణ్, అనిల్, రవి, రాములు, లక్ష్మీనారాయణ, పోచయ్య, వీరేశం, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు ఇబ్బందుల్లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-జోగిపేట



వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ రోజు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందలు ఏర్పడకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ మనోజ్ సూచించారు.అందోల్ మండలంలోని సంగుపేట, పోతిరెడ్డిపల్లి, కొండారెడ్డిపల్లి, జోగిపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో ఐదు పోలింగ్ కేంద్రాలు, పట్టణంలోని మిగతా పోలింగ్ కేంద్రాలను గురువారం పరిశీలించారు. ఎండలు విపరీతంగా ఉండడంతో ఓటర్లకు టెంట్లు, తాగునీరు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో రాజేష్, సూపరెంటెంట్ పట్లోళ్ల అశోక్, ఆర్ ఐ మహేందర్ రెడ్డి, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

జిన్నారంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-జిన్నారం



మండల కేంద్రమైన జిన్నారం, అలాగే సోలక్‌పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ.. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ, సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, మండలాధ్యక్షుడు రాజేష్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. సొలక్ పల్లిలో ఉపాధి హామీ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ అధ్యక్షురాలు కుంచాల నిర్మలాప్రభాకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌గౌడ్ బ్రహ్మేంద్రగౌడ్, మంద రమేష్, సొలక్‌పల్లి ప్రభాకర్ రెడ్డి, మంగళ రమేష్, ఆది రామకృష్ణ సత్యనారాయణ, రాజు, గోపి గౌడ్ మల్లేష్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మూడ్రోజులు అత్యంత కీలకం

నవతెలంగాణ-సంగారెడ్డి



పోలింగ్‌కు 72 గంటలు, 48 గంటల ముందు అత్యంత కీలకమైన నిశ్శబ్ద కాలంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఎన్నికల అధికారులతో జహీరాబాద్ పార్లమెంట్ సాధారణ ఎన్నికల పరిశీలకులు గోపాల్, జి.తివారితో కలిసి గురువారం వీడియో కాన్ఫరెన్సర్ నిర్వహించారు. కామారెడ్డి నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎన్నికల వ్యయ పరిశీలకులు మోతిలాల్ షెటే పాల్గొన్నారు. జహీరాబాద్ పార్లమెంటు నియోజక వర్గానికి సంబంధించి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ.. నిశ్శబ్ద కాలంలో పాటించాల్సిన నిబంధనలు వివరిస్తూ మూడు రోజులు అత్యంత కీలకమని సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, ఆబ్కారీ, వాణిజ్య పన్నులు, ఆదాయ పన్ను అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వేలెన్స్ బృందాలు, పోలీసులు, వ్యయ నియంత్రణ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికలు శాంతియుత వాతావరణంలో పారదర్శకంగా జరిగే విధంగా సంబంధిత విభాగాల అధికారులు, ఇంలిజెన్స్ బృందాలు గట్టి నిఘా కొనసాగిస్తూ అంకితభావంతో పనిచేయాలని కోరారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్‌లో సభలు, సమావేశాలు నిర్వహించొద్దని, జిల్లాయేతర వ్యక్తులు ఎవరు ఉండరాదని, కళ్యాణ మండపాలు, హెూటళ్లు, లాడ్జింగులు తనిఖీ చేయాలని, అంతర్ రాష్ట్ర, జిల్లా సరిహద్దు చెక్ పోస్టుల వద్ద డబ్బు, మద్యం, బహుమతుల రవాణాపై గట్టి నిఘా పెట్టాలని అన్నారు. పోలింగ్ రోజు, పోలింగ్ కు ముందు రోజు రాజకీయ ప్రకటనలకు సంబంధించి ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందేలా చూడాలన్నారు. పోలింగ్ తేదీ, సమయం గంట పెంపుపై స్వీప్ ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో విస్తృత ప్రచారం చేస్తున్నామన్నారు. రాజకీయ పార్టీల ప్రకటనలకు సంబంధించి ఎంసిఎంసి ద్వారా అనుమతులకు కమిటీని అప్రమత్తం చేశామన్నారు. వేసవి దృష్ట్యా అన్ని పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, ఫర్నీచర్, మంచినీరు, షామి యానా, వీల్ చైర్, ఫస్ట్ ఎయిడ్ వంటి కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నావ న్నారు. ఈవీఎంల కమీషనింగ్ పూర్తయిందని, సెక్టోరల్ అధికారులకు శిక్షణ ఇచ్చామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, 11న పోలింగ్ సిబ్బంది 3వ విడత ర్యాండమైజేషన్ చేస్తున్నామని తెలిపారు. సిబ్బందిని, ఈవీఎంలను తరలించుటకు అవసరమైన వాహనాలు సమకూర్చుకున్నామని, ఓటర్ స్లిప్పులు పంపిణి చేశామన్నారు. ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ.. నిశ్శబ్ద కాలంలో సభలు, సమావేశాలు జరగకుండా, ఓటర్లను డబ్బు, మద్యం, బహుమతులతో ప్రలోభ పెట్టకుండా అంతర్ రాష్ట్ర, జిల్లా సరిహద్దుల్లో ఎఫ్ఎస్‌టి, ఎస్.ఎస్.టి. బృందాల ద్వారా గట్టి నిఘాకు చర్యలు తీసుకున్నామని, ఎన్నికలు ముగిసే వరకు 144 సెక్షన్ అమలు చేయనున్నామన్నారు. మద్యం నిలువల విస్తృత దాడులకు ఆబ్కారీ శాఖకు తగు ఆదేశాలిచ్చామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, నోడల్ అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ.పరమేష్ , ఎలక్షన్ విభాగం పర్యవేక్షకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



డాక్టర్ స్వామి గౌడ్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ-సంగారెడ్డి

సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ స్వామి గౌడ్ జయంతి సందర్భంగా గురువారం సన్ రైజ్ హాస్పిటల్ ఆవరణలో రక్తదానం శిబిరం నిర్వహించారు. సుమారుగా 120 మంది రక్తదానం చేశారు. గత తొమ్మిది ఏండ్లుగా ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వామి గౌడ్ మాట్లాడుతూ.. ప్రతీ ఆరు నెలలకు ఒకసారి రక్తం దానం చేయవచ్చున్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు. రక్తదానం చేయడానికి ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో డాక్టర్ మల్లిక, పూసలు లింగ గౌడ్, నక్క నాగరాజుగౌడ్, పి. సంతోష్ గౌడ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బి.బి పాటిల్ ఆధ్వర్యంలో బీజేపీలోకి చేరికలు

నవతెలంగాణ-జహీరాబాద్



స్థానిక బీజేపీ కార్యాలయంలో ఎంపీ అభ్యర్థి బి.బి పాటిల్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు గురువారం బీజేపీలో చేరారు. వారికి బి.బి పాటిల్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని రద్దు చేసే ప్రసక్తే లేదని ప్రధాని మోడీ ప్రకటించారన్నారు. ఇతర పార్టీల నాయకుల కలబొల్లి మాటలు విని ప్రజలు అధైర్య పడకూడదన్నారు.గత పదేండ్లలో జహీరాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. ఈసారి కూడా అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ సమావేశంలో నాయకులు రాష్ట్ర కార్యదర్శి ఎం జైపాల్ రెడ్డి, డీసెట్టి పాటిల్, పాండురంగారెడ్డి, గోవర్ధన్ రెడ్డి సుభాష్ రెడ్డి గొల్ల భాస్కర్ నరసింహారెడ్డి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

గోంగులూరులో రైతు అవగాహనా సదస్సు



నవతెలంగాణ-పుల్కల్

మండల పరిధిలోని గోంగులూరు గ్రామంలో గురువారం రైతు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జోగిపేట సబ్ కోర్టు ఇన్చార్జి న్యాయమూర్తి శాలిని ప్రత్యేకంగా హాజరై మాట్లాడుతూ.. అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌లో లీగల్ అవేర్నెస్ క్యాంప్ నిర్వహించడం జరిగిందన్నారు. సాగునీటికి సంబంధించిన ముఖ్యమైన విత్తన చట్టం గురించి ప్రతీ రైతు తెలుసుకోవాలన్నారు. దేశంలో పెరిగిన వ్యవసాయ ఉత్పత్తి దృష్ట్యా ఉద్యాన పంటలతో సహా.. వ్యవసాయ అవసరాల కోసం విక్రయించాల్సిన విత్తనాల జ్ఞానేతను నియంత్రించడం అవసరమన్నారు. అసైన్మెంట్ భూముల చట్టం, రైతుబీమా, తెలంగాణ సర్వే బౌండరీ యాక్ట్, రైతులు పండించిన పంటల బీమా, పురుగు మందుల గురించి వివరంగా చెప్పారు. చిన్నచిన్న భూ తగాదాల కోసం కోర్టుల చుట్టూ తిరిగి డబ్బును, సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు. చిన్న సమస్యలను తమ గ్రామాల్లోనే పరిష్కరించుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మనిషా, ఎల్‌వీలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

గురుకుల డిగ్రీ కళాశాల అధ్యాపకురాలికి డాక్టరేట్



నవతెలంగాణ-మునిపల్లి

ఖమ్మం జిల్లా బొనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన బోళ్ల మాధవికి ఇంగ్లీష్ విభాగంలో ప్రతిష్టాత్మకమైన డాక్టరేట్‌ను ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రధానం చేసింది. ఆంగ్లీ సాహిత్యంలో ఆఫ్రికన్ అమెరికన్ మహిళా రచయిత్రుల యొక్క పాత్ర అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఆచార్య డా.కొండ నాగేశ్వర్ పర్యవేక్షణలో పరిశోధనలు చేశారు. జాతీయ, అంతర్జాతీయ పత్రికల్లో ఇరువైకి పైగా పరిశోధన పత్రాలు ప్రచురించారు. ప్రస్తుతం ఆమె సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుదేరా మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ విభాగంలో అధ్యాపకురాలిగా పని చేస్తున్నాడు. డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ఆమెనుకళాశాల ప్రిన్సిపాల్ ఆరిఫా తెహసీన్ అభినందించారు. అనంతరం మాధవిని అధ్యాపక బృందం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-అమీన్‌పూర్



మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకి మద్దతుగా పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ సూచనలతో అమీన్‌పూర్ మున్సిపాల్టీ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బూత్ నెంబర్స్ 192, 193,194 మరియు 13 వ వార్డుల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ఎన్ హెూమ్స్,నల్లూరి హైట్స్, మల్లారెడ్డి కాలని, వందనపురి కాలని, భరత్ నగర్ కాలని, సృజన లక్ష్మి కాలని, బసవేశ్వర కాలని, దివ్యశ్రీ కాలని మరియు రాజరాజేశ్వరి కాలనీల నుండి కార్యకర్తలు మరియు కాలనీల పెద్దలు లక్ష్మీకాంతరావు, కిషన్ పంతులు, చుక్కారెడ్డి, మురళి, శ్రీనివాసరెడ్డి,రాము,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-మనూర్

మండలంలోని పుల్కుర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సంగారెడ్డి ఆధ్వర్యంలో జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యులు ప్రతాప్ రెడ్డి, అమర్నాథ్, దత్తురెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో కబీర్ సాబ్, సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్‌లోకి తూముకుంట మాజీ సర్పంచ్..

నవతెలంగాణ-జహీరాబాద్



మండలంలోని తుముకుంట గ్రామ తాజా మాజీ సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ ఓనంరెడ్డి, వార్డు మెంబర్లు ఫయజ్, నర్సింహా రెడ్డి, సాయి కుమార్, లక్ష్మయ్య, బిచ్చప్ప, శ్యాంసుందర్, మొగులప్పతో పాటు ఓ 30మంది గురువారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి మాజీ మంత్రి, జహీరాబాద్ ఇన్‌ఛార్జ్ చంద్రశేఖర్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఫిలిం బోర్డ్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి, మండలాధ్యక్షులు నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సినియర్ నాయకులు ఉగ్గెల్లి రాములు , ఇమామ్ పటేల్, సర్పంచ్లు నాగు, రాజు, కిష్టన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

గడ్డపోతారం గ్రామ బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సీనియర్ నాయకుడు విష్ణు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి.. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్స్ శ్రీకాంత్ రెడ్డి, గడ్డం శ్రీశైలం, మండల్ ప్రెసిడెంట్ క్రిష్ణ, ఎంపీటీసీ జనాభాయి, ఉప సర్పంచ్ రవి, అర్జున్, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

జోరందుకున్న ప్రచారాలు..

నవతెలంగాణ-వట్‌పల్లి



ఎన్నికల సమయం దగ్గర పడడంతో వివిధ పార్టీల నాయకులు ప్రచారంలో జోరు పెంచారు. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని గొర్రెకల్ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా నిర్జప్లా గ్రామంలో బీజేపీ శ్రేణులు జోరుగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికే కొన్ని గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి.. ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. కాగా ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తూ.. తమ పార్టీ అభ్యర్థినే గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు.

జహీరాబాద్ ఎంపీ స్థానం కాంగ్రెస్‌దే..

నవతెలంగాణ-న్యాల్‌కల్



జహీరాబాద్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకో వడం ఖాయమని మాజీ మంత్రి, పార్టీ జహీరాబాద్ ఇన్‌ఛార్జి చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని కల్‌బేమల్, వడ్డీ, రేజింతల్ గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో రేజింతల్ గ్రామంలో ఇతర పార్టీల నాయకులు, వార్డ్ మెంబర్ మస్తాన్, పలువట్ల మల్ రెడ్డిలు చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా రేజింతల్ ఎంపీటీసీ మల్లిక మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఈ ఎన్నికల్లో గెలిపిస్తే.. ప్రతినిత్యం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. కాబట్టి ఆంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, గుంజేటి చంద్రప్ప, తిరుపతిరెడ్డి, సిద్ధిలింగయ్య స్వామి, గౌసిద్దీన్, రేజింతల్ ఎంపీటీసీ మల్లిక శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సిరాజో ద్దీన, మైముద్ అలీ,శశికాంత్‌రెడ్డి, సునీల్, రఫీయేద్దీన్, ఇస్మాయిల్ తదితరులున్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మునిపల్లి

జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌కు మద్దతుగా జెడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్‌లు స్థానిక నాయకులతో కలిసి ఖమ్మంపల్లిలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల ప్రేమ అభిమానాలు పొందిందని, నేటి ప్రభుత్వం పాలనలో విఫలమైందన్నారు. గ్రామాల్లో ప్రజలు బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. ప్రజా వ్యతిరేక బీజేపీ, కాంగ్రెస్‌లకు ఎంపీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ పైతర మొగులయ్య, కాలాల్ యాదయ్య గౌడ్, తుడుం దుర్గయ్య, తుడుం సుభాష్, ఫారుక్ పటేల్, గాండ్ల నరేష్ , మండల మైనార్టీ అధ్యక్షుడు చీలపల్లి మౌలానా, మాజీ వార్డు మెంబర్స్ బుర్ర సురేష్, నాయకోటి జగదీశ్వర్, ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం), కాంగ్రెస్ నాయకుల ఉమ్మడి ప్రచారం

నవతెలంగాణ-కొండాపూర్



మండల కేంద్రంలోని గంగారం గ్రామంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దుతుగా సీపీఐ(ఎం), కాంగ్రెస్ నాయకులు గురువారం ఉమ్మడిగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.బీజేపీ, బీఆర్ఎస్‌లు అధికారంలోకి వస్తే కుల, మత హింసాకరమైన చర్యలకు దారితీస్తుందన్నారు. కాబట్టి ఇండియా కూటమి అభ్యర్థి నీలం మధునే తప్పక గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోఅనిల్ కుమార్, చంద్రం, నర్సిములు, హనుమంత్ రెడ్డి, మహ్మద్ రఫీ, రాజు, రఫీ, రమేష్, భుజంగం, రత్నమ్మ, బుచ్చమ్మ, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదు



నవతెలంగాణ-కంగ్టి

ప్రలజకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టని బీజేపీ, కాంగ్రెస్‌లకు లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని బీఆర్ఎస్‌వీ జిల్లా నాయకుడు పవన్‌పాటిల్ అన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు ప్రతీక్షణం ప్రజల గురించి ఆలోచించిన బీఆర్ఎస్‌కే ఓటు అడిగే హక్కు ఉన్నదన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చావు నోట్లో తలకాయ పెట్టి మరి రాష్ట్రాని సాధించి 10 ఏండ్ల పాలనలో రాష్ట్రాని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. నారాయణఖేడ్ లో భూపాల్ రెడ్డి సారథ్యంలో బీఆర్ఎస్ బలంగా ఉందన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లు రెండూ జాతీయ పార్టీలైనా ప్రజల కోసం చేసిందేమీ లేదన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలని.. జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి సంబంధించి గాలి అనిల్ కుమార్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు.

వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

మెదక్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ శ్రేణులు గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. సిద్దిపేటరూరల్ మండల పరిధిలోని రాఘవపూర్ మధిర గ్రామమైన ఇంద్రగూడెంలో ఉపాధి పని ప్రదేశం వద్ద ఎంపీపీ శ్రీదేవి చంద్ర రావు, జెడ్పీటీసీ యాదగిరిలు స్థానిక నాయకులతో కలిసి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వచ్చాయన్నాని.. ఆ అభివృద్ధి అలాగే కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేసి వెంకట్రామి రెడ్డిని అఖండ విజయంతో గెలిపించాలని ఉపాధి కూలీలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ నర్సింలు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు తిరుపతి, పిట్ల పోచయ్య, కాంతుల రాజు, కాంతుల సత్యనారాయణ, సంపంగి తిరుపతి, గొడుగు గణేష్, రేణిగుంట సత్యం, సురేష్, శ్రీకాంత్, కోడు రమేష్, వెంకటేష్, గ్యార మల్లేష్, శ్రీకాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ సిబ్బందికి సరైన వసతులు ఏర్పాటు చేయాలి

- పీఆర్టీయుటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ



నవతెలంగాణ-మెదక్

ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు ట్రైనింగ్ దినాలతో కలిపి పని చేసిన దినాలకు సంపాదిత సెలవుల మంజూరుతో పాటు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ల వద్ద సరైన ఏర్పాట్లు చేయాలని పీఆర్టీయుటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ పేర్కొన్నారు. గురువారం మెదక్ కలెక్టర్, ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసివిని దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాలలో మంచినీటి వసతితో పాటు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బందికి అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో ఒకే విధమైన రెమ్యునేషన్ ఇవ్వాలని తెలియజేశారు. పోలింగ్ ముగిసిన మే 13 రాత్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ల నుంచి ఆయా మండల కేంద్రాలకు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు.

నర్సాపూర్ సభకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-నిజాంపేట



నర్సాపూర్‌లో జరిగే రాహుల్ గాంధీ బహిరంగ సభకు మండల కేంద్రం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికల తో పూర్తిగా తుడిచిపెట్టుకు పోతుందన్నారు. జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, మండలాధ్యక్షుడు మారుతి పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్ ఎంఎస్ఎస్ఓ మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, ముత్యాల సత్యనారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మసూద్ అలీ, బోయిని చంద్రం, గరుగుల శ్రీనివాస్, తాజా మాజీ ఉపసర్పంచ్ బాబు, నస్కల్ లక్ష్మా గౌడ్ ,బండారి ఎల్లయ్య ధరావత్ విట్టల్, తదితరులు పాల్గొన్నారు

అబద్దాల కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి

- మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్

నవతెలంగాణ-మనోహరాబాద్



అబద్దాల కాంగ్రెస్‌కు ప్రజలంతా ఓటుతో బుద్ధి చెప్పి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్‌రాంరెడ్డి ని బారీ మెజారిట తో గెలిపించాలని తూప్రాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్ కోరారు. గురువారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సరాఫ్ సతీష్‌ఆరితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ది జరిగిందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ కృషి చేశారని 24 గంటల ఉచిత విద్యుత్, కళ్యాణలక్ష్మి, రైతు బందు, రైతు భీమా లాంటి అనేక సంక్షేమ పథకాలతో ఆదుకన్న ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత, అబద్దాల హామీలతో గద్దెనెక్కిందని ఐదు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు ఇచ్చి హమీలను కూడా నెరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్ ముదిరాజ్, పసుల నారాయణ, సత్తార్, కృష్ణ, సిందె చంద్రం, విశ్వం, శ్రీనివాస్లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

ఈదురు గాలులతో విరిగిన విద్యుత్ స్తంభాలు

- విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-నార్సింగి



మండల వ్యాప్తంగా బుధవారం రాత్రి భారీగా ఈదురు గాలులు వీసాయి. ఈదురు గాలుల తీవ్రతకు ఇండ్ల పైకప్పులకు వేసిన రేకులు ఎగిరి పోయాయి, చెట్లు నేలకొరిగాయి, విద్యుత్ స్తంభాలు విరిగి భారీ నష్టం వాటిల్లింది. విద్యుత్ సరఫరాలో కూడా 5-6 గం వరకు తీవ్ర అంతరాయం కలిగింది. నార్సింగి సెక్షన్ విద్యుత్ ఏఈ సీహెచ్ స్వామి విద్యుత్ శాఖకు ఈదురు గాలుల వల్ల జరిగిన నష్టాన్ని వివరిస్తూ నార్సింగి సెక్షన్ పరిధిలో పదిహేను వరకు విద్యుత్ స్తంభాలు విరిగాయని, కొన్ని చోట్ల చెట్లు స్థంబాలపై పడడం వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం, సంస్థకు నష్టం జరిగిందని తెలిపారు. తాము వెంటనే స్పందించి తమ సిబ్బందితో కలిసి సమస్యను పరిష్కరించి తొలుత గృహాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరణ చేశామని, పొలాలలో ప్రస్తుతానికి కోతలు జరుగుతున్న కారణంగా విద్యుత్ అవసరం లేనందు వల్ల ఇళ్లకు సరఫరాపై దృష్టి సారించామని వివరించారు. గురువారం కూడా మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని, మిగిలిన పనులు పూర్తి చేస్తామన్నారు. ఒక వైపు ఉక్క పోతతో బాధ పడుతూ విద్యుత్ సరఫరా లేక పోవడంతో అర్ధరాత్రి వరకు ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు.

బీజేపీలో కొనసాగుతున్న చేరికలు

నవతెలంగాణ - నిజాంపేట



మండల కేంద్రంలో పలువురు వార్డు సభ్యులు యువకులు, జడ్పిటిసి పంజా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో, బిజెపి ఎంపీ అభ్యర్థి అయిన రఘునందన్ రావు సమక్షంలో బిజెపిలో చేరిడం జరిగింది. ఇందులో భాగంగా మావురం రామచంద్రం, వార్డు సభ్యులు అయినా తాడెం తిరుపతి ,రంగారి స్వామి జంగిటి శశికుమార్,కొలుకూరి శ్రావణ్ రెడ్డి, వెల్దుర్తి భాస్కర్ గౌడ్, బూరుగుపల్లి రాజు చేరడం జరిగింది. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ మోసాలను గమనించి ప్రజలు బిజెపిలో చేరుతున్నారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు. అవినీతిమయంలో బీఆర్ఎస్ పార్టీ కూరుకు పోయిందన్నారు. నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానిని చేయడానికి కంకణబద్ధులయ్యారన్నారు. కార్యక్రమంలో సిద్దరాం రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పంజా బాబు, వార్డ్ మెంబర్ ఆముదరాజు, ,జాల పోచయ్య, గెరిగంటి బాబు, జిపి స్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే నిరుపేదలకు న్యాయం

- నీలం మధును బారీ మెజారిటీతో గెలిపించాలి
- ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి

నవతెలంగాణ-మనోహరాబాద్



కాంగ్రెస్ పాలనలోనే నిరుపేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలం లోని రంగాయిపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధకు మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని నాయకులు పాల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో కొనసాగుతున్న ఉపాదిహామీ కూలీల వద్దకు వెళ్లి నీలం మధుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడుతుందని ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా నెరవేర్చి తీరుతుందని పేర్కొన్నారు. ఆగష్టు 15లోగా ప్రతి రైతుకు రెండు లక్షల ఋణమాఫీ చేసి తీరుతుందని, అలాగే ప్రతి మహిళకు 2500 రూపాయలను కూడా అందించి ఆదుకుంటుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే అభ్యర్థి నీలం మధును బారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ విఠలరెడ్డి, నాయకులు భాను, నర్సయ్య, శ్రీహరిగౌడ్, శ్రీనివాస్, యాదగిరి, సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ -వెల్దుర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు గ్రామాల బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు గురువారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నరసాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో వెల్దుర్తి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ మాజీ బీఆర్ఎస్ వార్డ్ సభ్యుడు సత్తయ్య తో పాటు శ్రీనివాస్ ఆరెగూడెం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ బాల మల్లయ్యతో పాటు బిజెపి కార్యకర్త ప్రశాంత్ ముదిరాజ్ మరికొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బారాస ప్రభుత్వం ప్రజలను పట్టించుకోక తన సొంత లాభం కోసం పార్టీ పని చేసిందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన పనులకు డబ్బులు రాక అప్పుల పాలై పట్టించుకునే నాయకుడు లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అంజనేయులు గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ నరసింహారెడ్డి తో పాటు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించండి.. రాజ్యాంగాన్ని కాపాడండి

- ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యరి నీలం మధును గెలిపించాలి
- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు కె.మల్లేశ్, కె.గీత

నవతెలంగాణ-మెదక్

మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ బిజెపిని ఓడించి, ఇండియా కూటమిలో భాగంగా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.మల్లేశ్, జిల్లా కమిటీ సభ్యులు కె.గీతలు పేర్కొన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని 6వ వార్డు పరిధిలోని జంభికుంట, టీఎన్జీవో కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పది సంవత్సరాల కాలంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. మతోన్మాదాన్ని పెద్ద ఎత్తున పెంచి పోషిస్తూ బడుగు, బలహీన వర్గాల మీద దాడులు జరుగుతున్నాయన్నారు. దళితులు బతికేటువంటి పరిస్థితి లేదన్నారు. కాకులను కొట్టి గద్దలకు వేసిన చందంగా పేదల ఆస్తిని దోచి దేశంలోని కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెడుతున్నట్లు తెలిపారు. దేశంలో మొత్తం నలుగురి పాలన కొనసాగుతుందన్నారు. నరేంద్ర మోడీ, అమిత్ షా దేశాన్ని అమ్ముతుంటే ఆదాని, అంబానీ లాంటి వారు దేశాన్ని కొంటున్నారన్నారు. దేశ ఆస్తుల్ని ప్రభుత్వ సంస్థలని ప్రైవేట్ పరం చేస్తూ కోట్లాది రూపాయలు గడిస్తున్నారన్నారు. పది సంవత్సరాల కాలంలో కార్పొరేట్ శక్తుల ఆస్తులు 10 రెట్ల నుంచి 20 రెట్లు పెరిగితే, పేదల ఆస్తులు విపరీతంగా తగ్గిపోయిన పరిస్థితి చూస్తున్నామన్నారు. సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టిన పరిస్థితి తీసుకొచ్చిందన్నారు. మళ్లీ మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తే దేశంలోని ఏ వ్యవస్థ ప్రభుత్వంలో మిగలదన్నారు. రాజ్యాంగ వ్యవస్థల్లో కీలకమైనే, స్వతంత్రంగా పనిచేసేటటువంటి ఎలక్షన్ కమిషన్ బీజేపీ ప్రభుత్వం చేతుల్లోకి వెళ్లిపోయిందన్నారు. ఇది ఇంకమ్‌టాక్స్ మొదలైన రాజ్యాంగ సంస్థలను ఉపయోగించుకొని మోడీ రాష్ట్రాలలో ప్రభుత్వాలను పడగొట్టి తమ వైపు తిప్పుకుంటుందన్నారు. ఎన్నికల బాండ్ల పేరుతో ఎస్బిఐ కనీసం బాండ్ల వాస్తవాలు బయట పెట్టకపోవడంతో సుప్రీంకోర్టు మొట్టికాయ వేస్తే తప్ప బయట పెట్టని పరిస్థితి బీజేపీ కల్పిస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారన్నారు. రాజ్యాంగంలో బడుగు, బలహీన వర్గాలకు అనుకూలంగా ఉన్న అనేక చట్టాలను



44 రకాల చట్టాల నుంచి 4 లేబర్ కోడ్‌లను కుదిస్తూ చట్టం చేసిందన్నారు. దీంతో కార్మిక,బడుగు, బలహీన వర్గాలు తమ హక్కులను కోల్పోతున్నారన్నారు. రైతు చట్టాలను రద్దు చేస్తే పోరాడి సాధించుకున్నారన్నారు. కావున మతోన్మాద కార్పొరేట్‌కు అనుకూలంగా ఉన్న బీజేపీని ఓడించి, ఇండియా కూటమిలో భాగంగా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని ప్రజానీకానికి సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కమిటీ పిలుపునిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు లచ్చా గౌడ్, దుర్గా, నాగమణి, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ కమిషనర్‌పై చర్య తీసుకోవాలి

- టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మారావు

నవతెలంగాణ-మెదక్



రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ వివాదం పరిష్కారం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖ కమిషనర్‌ను ఆ బాధ్యత నుంచి వెంటనే తొలగించాలని టీఎస్ యుటిఎఫ్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మారావు డిమాండ్ చేశారు. గురువారం మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్‌లో అభ్యంతరంగా నిలిచిపోయిన పదోన్నతుల కొనసాగింపు పట్ల ఆటంకంగా ఉన్న టెట్‌పై ఎన్సీటిఈ వివరణ తీసుకోవాలని పదే పదే ప్రాతినిధ్యాలు చేసిన దరిమిలా ఫిబ్రవరిలో క్లారిఫికేషన్ కోసం లేక రాసి రహస్యంగా ఉంచారన్నారు. ప్రధానోపాధ్యాయులకు పనిచేస్తున్న పాఠశాలల స్థాయిలో మార్పు లేనప్పుడు పదోన్నతులకు (టెట్) అవసరం లేదని పేర్కొంటూ ఏప్రిల్ 8వ తేదీన వచ్చిన వివరణ లేఖను వెల్లడించకుండా ఉపాధ్యాయులందరినీ మానసిక క్షోభకుగురి చేయడంతో పాటు, ఉపాధ్యాయులు అందరినీ టెట్‌కు దరఖాస్తు చేయించడం ద్వారా లక్షల రూపాయలు వృధా చేయించారని విద్యాశాఖ కమిషనర్ దేవసేన వైఖరిపై మండిపడ్డారు. గత మూడు సంవత్సరాలుగా విద్యాశాఖలో వేలాది కోర్టు కేసులు పడటానికి కమిషనర్ అసమర్థ, వ్యవహార శైలి కారణమని ఆరోపించారు. కమిషనర్ దేవసేనను ఆ బాధ్యత నుంచి తక్షణమే తప్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ముగిసేలోగా ఎన్సిటీఈ నుంచి మరికొన్ని అంశాలపై వివరణ తీసుకొని ఎన్నికలు ముగిసిన వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్‌లో బదిలీ అయిన ఉపాధ్యాయులను ఎన్నికలు ముగిసిన వెంటనే రిలీవ్ చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలలో విద్యా వాలంటీలను నియమించి, ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని, సర్వీస్ పర్సన్‌లను నియమించాలని, మోడల్ స్కూల్, గురుకులాల్లో వేసవి సెలవులు ముగిసేలోగా బదిలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. గత సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కవిత, అజయ్, కోశాధికారి రవీందర్ రెడ్డి, కార్యదర్శులు సుధాకర్, బీమ్లా నాయక్, యేసయ్య, పోచయ్య, షాకిర్ అలీ, భూషణం, శేఖర్, ప్రేమ్ కుమార్, ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంలోనే బీసి సబ్బండ వర్గాలు అభివృద్ధి

- రాష్ట్ర ముదిరాజ్ మహసభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్

నవతెలంగాణ-మనోహరాబాద్



ముదిరాజ్‌లంతా ఐకమత్యంగా ఉండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్‌రాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకునే విధంగా ముదిరాజులంతా తీర్మాణం చేసుకున్నట్లు రాష్ట్ర ముదిరాజ్ మహా సభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలంలోని ఓ ప్రైవేటు ఫాంహౌజ్‌లో జరిగిన ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళణంలో ఆయన ముఖ్య అతిధిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసి సబ్బండ వర్గాల అభ్యున్నతి కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాల గ్యారెంటీలంటూ ఉత్తుత్తి హమీలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి కానీ అలాగే మరో అభ్యర్థి రఘునందన్‌రావ్ కేవలం వాగ్దానాలే తప్ప చేతల్లో ఉండవన్నారు. గతంలో బీజేపి అభ్యర్థి ముదిరాజ్‌లను ఎన్నో మోసపూరిత హమీలతో మోసం చేసి గెలిచాడని తరువాత జరిగిన ఎన్నికల్లో ఆయన హమీలను నమ్మక 55 వేల ఓట్ల తేడాతో ఓడించినట్టు ఆయన పేర్కొన్నారుఈ సారి కూడా రఘునందన్‌రావ్‌కు తగిన గుణపాఠం చెబుతామని ఆయన పేర్కొన్నారు. గత ఎన్నికల్లో రఘునందన్‌రావ్ ముదిరాజ్‌లను బీసి డి నుంచి ఏ లకు మారుస్తామని చెప్పి ముదిరాజ్‌లను మోసగించారని, ఆ హమీని అబద్దమని గ్రహించిన ముదిరాజ్‌లు గత ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించారని తెలిపారు. మరో వైపు రేవంత్‌రెడ్డి ఆరుగ్యారెంటీలని అబద్దాల గ్యారెంటీలుగా చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఏ ఒక్కటికూడా నెరవేర్చిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కరెంటు పోతే చరిత్ర ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు ఉంటే చరిత్ర అనే చందంగా తయారైందని పేర్కొన్నారు. మన గళాన్ని పార్లమెంటులో వినిపించే సత్తా ఉన్న అభ్యర్థి వెంకట్‌రాంరెడ్డిని బారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు ముదిరాజ్‌లు సిద్దంగా ఉన్నారని కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్, పంజా భిక్షపతి ముదిరాజ్, సత్యనారాయణముదిరాజ్, పురం గిరిధర్‌ముదిరాజ్, పాండుముదిరాజ్, కుంట రాజులతో పాటు అధిక సంఖ్యలో ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

అబద్దాల మాటల మరాఠీ కాంగ్రెస్

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి

నవతెలంగాణ- కౌడిపల్లి



అబద్దాల మాటల మరాఠీ కాంగ్రెస్ ప్రభుత్వమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి పేర్కొన్నారు. గురువారం కౌడిపల్లి మండలంలోని ధర్మసాగర్, సదాశివ పల్లి, కంచన్ పల్లి, రాయిలాపూర్‌తోపాటు పలు గ్రామాల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే సునీత రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. చేతకాని ప్రభుత్వం ఉచిత హామీలతో ప్రజలను మభ్య పెట్టడమే కానీ ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదన్నారు.బిజెపి రాముని గుడితో, కాంగ్రెస్ కులం పేరుతో ప్రచారం చేస్తుందన్నారు. ప్రజా సమస్యలపై అవగాహన చిత్తశుద్ధిలేని కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఒక్కటేనన్నారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే వ్యవసాయ బోర్ల వద్ద మోటర్లు బిగించి రైతులకు నష్టం చేకూరుస్తుందన్నారు. బిజెపి వస్తే వ్యవసాయాన్ని ప్రైవేటీకరణ చేయడంతో పాటు నిత్యవసర సరుకులపై టాక్సీలు మూత మోగిస్తుందన్నారు. కాంగ్రెస్ బిజెపి దొందు దొందే అంటూ బడాబాయ్ చోటా బాయ్ లాగా ఉన్నాయని కామెంట్ చేశారు. ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. అభివృద్ధి చేసిన పార్టీకే పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్, వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా, ఎంపీటీసీల పురం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, మహేష్ గౌడ్, గాదె మల్లేశం, మహిపాల్ రెడ్డి, నాయి కోటి రాజు, నాయి కోటి లింగం పటేల్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సంజీవ్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి అధ్యక్షుడు శివ, పార్టీ అధ్యక్షుడు కొట్టల రవి,రజిని సుధాకర్, పోల నవీన్, పిఎసిఎస్ డైరెక్టర్ దోసలి మల్లేశం యాదవ్,ఎల్లం, కాంతారావు, సంజీవ్, లింగం, పాష, కిషోర్ గౌడ్, జీవన్ గౌడ్, సత్యనారాయణ రెడ్డి, సంతోష్ గౌడ్, శ్రీనివాస్ , ప్రతాప్ గౌడ్, రవి సాగర్, బురిగారి వెంకన్న తదితరులున్నారు.

ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

- ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

నవతెలంగాణ - హవేలీ ఘనపూర్



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని మెదక్ మాజీ ఎమ్మెల్యే పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు గురువారం మండల పరిధిలోని తొగిట, ముత్తాయి కోట, హవేలీ ఘనాపూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని కేసీఆర్ హాయంలో మెదక్ రూ.50 కోట్లు, ఏడుపాయలకు రూ.100 కోట్లు, ప్రతి గ్రామానికి రూ.15 లక్షలు, నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట పట్టణాలకు రూ.25 కోట్లు అభివృద్ధి పనులకు మంజూరు చేస్తే ప్రస్తుత మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అవగాహన లేకుండా నిధులను నిలిపివేశారని మండిపడ్డారు. మహిళలకు రూ.2500, పెన్షన్ రూ.4000రైతు బోనస్ అమలు చేస్తామని ఎన్నికల్లో చెప్పి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. మెదక్ పార్లమెంటరీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయంలోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆసరా పెన్షన్లు రైతుబంధు రైతు బీమా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు అమలు జరిగాయని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, మెదక్ జిల్లా ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు కొసిరెడ్డి మాణిక్య రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల ఇన్చార్జ్ బాల్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు మేకల సాయిలు, రామచంద్ర రెడ్డి, నరేందర్ రెడ్డి, సత్య గౌడ్, మాజీ సర్పంచ్ లు మంద శ్రీహరి అనురాధ కృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యుడు ఖాలేద్, నాయకులు మోహన్ గౌడ్ ,రవి, లక్ష్మణ్, కురుమ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకటరామిరెడ్డిని గెలిపించుకుందాం



నవతెలంగాణ- వెల్దుర్తి: మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మాజీ సర్పంచ్ పాల్వంచ శేఖర్ అన్నారు. గురువారం మండల పరిధిలో ఆరెగూడెం గ్రామంలో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి మాజీ సర్పంచ్ పాల్వంచ శేఖర్ మైపాల్ రెడ్డి రాజిరెడ్డి మహేందర్ రెడ్డి సత్తిరెడ్డిలతో కలిసి ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గొల్ల రాజయ్య గొల్ల శేఖర్ యేసయ్య శీను తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నార్సింగి



మండల పరిధి గ్రామాలైన వల్లూరు, నర్సంపల్లి, జప్తి శివనూర్‌లలో మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట రాంరెడ్డిని గెలిపించాలని కోరుతూ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వెంకటరాంరెడ్డి కుటుంబ సభ్యులైన వెంకట నారాయణ రెడ్డి, సరితలతో పాటు ఎంపీపీ సబితా రవీందర్, జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు లు వెంకట్ రాంరెడ్డి గెలుపు కోసం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారంతో పాటు ఉపాధి హామీ కూలీలను వారి పని ప్రదేశాలలో కలిసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్, బీజేపీ లు ఇస్తున్న హామీలను నమ్మి మోసపోతే గోస పడతామన్నారు. ఈ కార్యక్రమంలో వాల్లూరు బీఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అబ్దుల్ వాహెద్, ఉపాధ్యక్షుడు జనార్ధన్, నరేష్, నర్సంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు లాలం, నాయకుడు సత్యం పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌ల మోసపూరిత హామీలను నమ్మొద్దు



నవతెలంగాణ-నార్సింగి

కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, మాజీ సర్పంచ్ తాళ్ల కృష్ణా గౌడ్‌ల ఆధ్వర్యంలో మండల పరిధి గ్రామమైన శేరిపల్లిలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ద్వారానే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ల మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దని, రాష్ట్రం లో బీఆర్ ఎస్, దేశంలో బీజేపీ లు చేసిన అభివృధి ఏమి లేదని పేర్కొన్నారు. మెదక్ గడ్డ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని, నీలం మధును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల చిన్నకృష్ణ గౌడ్, మల్లేశం, బాలకృష్ణ గౌడ్, సిద్ధిరాములు యాదవ్, మహేష్ గౌడ్, దంతోజి శ్రీనివాస్, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
4
సిద్దిపేట
శుక్రవారం | 10 మే 2024 | www.navatelangana.com

బీజేపీ, బీఆర్ఎస్‌లకి ఓటు వేసి వృధా చేసుకోవద్దు

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



బీజేపీ బీఆర్ఎస్‌లకు ఓటు వేసి మీ ఓటును వృధా చేసుకోవద్దని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని గణేష్ నగర్ లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ మీ ఎమ్మెల్యేగా 5 సంవత్సరాలు మా ప్రభుత్వం ఉంటుందని సమస్యలు అన్ని పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ పది ఏళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆర్టీసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కెడం లింగమూర్తి, చిత్తారి రవీందర్ పద్మ, తదితరులు పాల్గొన్నారు............

నగదు పట్టివేత

నవ తెలంగాణ - సిద్దిపేట



సిద్దిపేట పట్టణం పొన్నాల గ్రామ శివారులో ఉన్న ముదిరాజ్ ఫంక్షన్ హాల్‌లో ఎలాంటి ఆధారాలు లేకుండా ఉన్న రూ 6,30,400/- స్వాధీనం చేసుకున్నట్లు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ తెలిపారు. గురువారం అయన మాట్లాడుతూ లోకసభ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం విధులు నిర్వహిస్తుండగా సిద్దిపేట పట్టణం పొన్నాల గ్రామ శివారులో ఉన్న ముదిరాజ్ ఫంక్షన్ హాల్‌లో డబ్బులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని నమ్మదగిన సమాచారం రాగా సిబ్బందితో కలిసి వెళ్లినట్లు తెలిపారు. పయ్యావుల మల్లేశం, పయ్యావుల రాములు, చింతల శ్రీనివాస్, చింతల కుమార్, తుపాకుల బాల్ రంగం, వారి వద్ద ఉన్న రూ.6,30,400/- లక్షల రూపాయలకు ఎలాంటి ఆధారాలు లేనందున సీజ్ చేసినట్లు తెలిపారు. పూర్తి విచారణ జరిపి కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరుగుతుందన్నారు.

అభివృద్ధి అడగని ఎంపీ అవసరమా?

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

నవతెలంగాణ-కోహెడ



ప్రధానమంత్రి నరేంద్రమోడీ గతంలో కరీంనగర్‌కు వచ్చినప్పటికి ఎంపీగా ఉన్న బండి సంజయ్ అభివృద్ధి చేయమని అడగలేదని అలాంటి ఎంపీ కరీంనగర్‌కు అవసరమా అని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌లో మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడి పేరుతో రాజకీయం చేసే ప్రధాని నరేంద్రమోడీ వేములవాడలో ఎన్నికల సభ నిర్వహించి రాజన్నను దర్శించుకుని కనీసం రూ.5 వందల కోట్లు ఇవ్వకుండా మొండిచేయి చూపించారన్నారు. దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ రాజన్నకు ఎందుకు నిధులు కేటాయించలేదని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మార్పు తెస్తామంటే ప్రజలు నమ్మి ఆగమయ్యారు. కేసీఆర్ ఉన్నప్పుడు 24 గంటల కరెంట్ వచ్చేది, కాంగ్రెస్ వచ్చాక కరెంట్ కోతలతో మోటర్లు కాలిపోతున్నాయన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే కరీంనగర్‌కు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ తీసుకొస్తానన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసత్య హామిలతో అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. కరీంనగర్ టూ మనోహరబాద్ రైల్వేలైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభివృద్ధి కోరుకునే బీఆర్ఎస్‌కే ఓటు వేయాలని ఆయన కోరారు. ఎంపీపీ కొక్కుల కీర్తిసురేష్, రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, పార్టీ సీనియర్ నాయకులు పెర్యాల రవీందర్‌రావు, ప్యాక్స్ చైర్మన్ పేర్యాల దెవేందర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటస్వామి, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, నాయకులు మహేందర్, శ్రీకాంత్, లక్ష్మణ్, రహీం, కుమారస్వామి, శంకర్, వంశీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రాజెక్టులను ఎండబెట్టి కృత్రిమ కరువును సృష్టించిన రాష్ట్ర ప్రభుత్వం

జనగామ ఎమ్మెల్యే పల్లా, బీఆర్ఎస్ అభ్యర్థి మల్లేష్

నవతెలంగాణ-చేర్యాల



ప్రాజెక్టులను ఎండబెట్టి కృత్రిమ కరువును రాష్ట్ర ప్రభుత్వం సృష్టించిందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం చేర్యాల పట్టణ కేంద్రంలోని గాంధీ సెంటర్ నుంచి అంగడి బజార్ వరకు రోడ్ షో నిర్వహించి అనంతరం కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలకు ఎగనామం పెట్టిందని, ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క నోటిఫికేషన్ కూడా వేయకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఆరు నెలల్లో ఈ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ మాట్లాడుతూ తాను బడుగు, బలహీన వర్గాల కు చెందిన వాడినని, 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తే టికెట్ ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు. ఫోర్జరీలు, భూకబ్జాలు చేసే వ్యక్తి చామల కిరణ్ కుమార్ రెడ్డి అని, తనపై మాత్రం ఒక చీటింగ్ కేసు కూడా లేదన్నారు. తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేసుకుంటానన్నారు.

కొమ్మూరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-మద్దూరు



దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన 25 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు. కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. రానున్న రోజులలో బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రంలో భూస్థాపితం అవడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారిలో బోయిని యాదగిరి, ఎనగందుల రాములు, చెట్యాకరి సచిన్ ,గడ్డం సంజీవ రెడ్డి, యసరేని బాలయ్య, చెట్యాకరి శ్రీనివాస్, పోతన చక్రపాణి, యాసరేని శ్రీనివాస్, తుపాకుల చందూ, సొప్పరి సంపత్, అంగడి రాజశేఖర్, గొడుగు రాజశేఖర్, ఆలకుంట పర్శరములు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూరు జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అధ్యక్షుడు చెట్యాకరి కమలాకర్ యాదవ్, మద్దూరు, దూల్మిట్ట, మండల అధ్యక్షులు మేక మల్లేశం, కోల సాయిలు, గ్రామ శాఖ అధ్యక్షుడు బందారం సాగర్, తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్‌కే గిరిజన సంఘాల మద్దతు

గిరిజన జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ బీమా సాహెబ్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు గిరిజన సంఘాల మద్దతు ఉంటుందని గిరిజన జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ బీమా సాహెబ్ అన్నారు గురువారం గిరిజన సంఘాల నాయకులతో సమావేశమై విలేకరులతో మాట్లాడారు దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగ రక్షణ కొరకు ఇండియా కూటమిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్ నుండి ఇండియా బ్లాక్ అభ్యర్థి రాజేందర్ రావు ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. దేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి పార్టీని గెలిపిస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దుచేసి దేశంలో నియంతృత్వ పాలనను చట్టబద్ధం చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య శక్తులు, వామపక్షాలు బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపించాలన్నారు. శివరాజు, బోడ మోహన్ నాయక్, తిరుపతి, రవీందర్ నాయక్, రాజు నాయక్, ఇస్లావత్ రవి నాయక్, బానోతు వెంకటేష్ నాయక్, లక్పతి జవహర్లాల్, బానోత్ భాస్కర్ నాయక్ ,లావుడియా నరేష్, జగన్, భూక్య సంతోష్, శ్రీనివాస్ నాయక్, రాజు రమేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ముట్రాజ్ పల్లి గ్రామం చెందిన వివిధ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని గజ్వేల్ నియోజకవర్గంలో అభివృద్ధికి తగిన నిధులు ఇస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. మహిళల నుండి రైతుల నుండి కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి అపూర్వ స్పందన వస్తుందని ఆయన చెప్పారు. నియోజకవర్గంలో అన్ని పార్టీల నాయకులు కాంగ్రెస్లో చేరేందుకు ముందుకు వస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీలో చేరిన చీర్ల కనకయ్య. దేవులపల్లి నర్సింలు, పిట్ల స్వామి, నర్సింలు, శ్రీనివాస్, పిట్లా కనకయ్య, తదితరులు ఉన్నారు. సంగుపల్లి గ్రామానికి చెందిన నర్సింలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఖానాపూర్ గ్రామంలో కాంగ్రెస్ లో చేరికలు

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామంలో హమాలీ సంఘము సభ్యులు, గ్రామ సభ్యులు 40 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు తప్పెట శంకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించామని, ఖానాపూర్ గ్రామ అధ్యక్షులు ఘనపురం రమేశ్ తెలిపారు.

ఎన్నికలలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలి

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జనరల్ అబ్జర్వర్ , సిద్దిపేట కలెక్టర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎన్నికల నిర్వహణపై పూర్తి అవగాహన ఉండాలని కరీంనగర్ పార్లమెంటు జనరల్ అబ్జర్వర్ ఐఏఎస్ అమిత్ కటారియా, సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి అన్నారు. గురువారం హుస్నాబాద్ లోని ఐఓసీ కార్యాలయంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారితోపాటు ఎన్నికల సిబ్బంది, సెక్టోరియల్ ఆఫీసర్స్ తహసీల్దార్స్ ఎంపీడీవోలు రూట్ ఆఫీసర్లతో ఎన్నికల నిర్వహణ పైన పూర్తి అవగాహన కల్పించారు. ఎన్నికలు ముగిసిన తర్వాత రిసెప్షన్ సెంటర్ నిర్వహించి, ప్రతి రెండు గంటలకు ఒక్క సారి ఓటర్ టర్న్ అవుట్ తీసుకొని ఎన్నికల ముగింపు సమాచారం ఎన్నికల అధికారులకు నివేదిక సమర్పించాలన్నారు. ఈవీఎంలను కరీంనగర్ స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచుటకు ఆదేశాలు జారీ చేశారు. హుస్నాబాద్ ఐఓసీ బిల్డింగ్ లో నిర్వహిస్తున్న ఫెసిలిటేషన్ ల ప్రతి కౌంటర్ ను పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఓటు హక్కు కలిగి ప్రతి ఒక్కరు తమ తమ ఓటును హక్కును వినియోగించుకోవలని సూచించారు. హుస్నాబాద్ మోడల్ స్కూల్ లో నిర్వహిస్తున్న స్ట్రాంగ్ రూములను పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఆర్డిఓ వి. రామ్మూర్తి , హుస్నాబాద్ తాసిల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల డిప్యూటీ తహసిల్దారు రుక్మిణి , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అభివాదం చేస్తూ కేసీఆర్ పర్యటన

నవతెలంగాణ-బెజ్జంకి

కరీంనగర్ పట్టణంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ ఎన్నికల ప్రచార రోడ్ షోకు వేళ్తున్న శాసనసభ పక్ష నేత కేసీఆర్‌కు మండల పరిధిలోని తోటపల్లి గ్రామ స్టేజ్ రాజీవ్ రహదారిపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బోయినిపల్లి శ్రీనివాస్ రావు అధ్వర్యంలో గురువారం ఘన స్వాగతం పలికారు. మండల బీఆర్ఎస్ శ్రేణులకు, రైతులకు,గ్రామస్తులకు కేసీఆర్ అభివాదం చేస్తూ కరీంనగర్ జిల్లా పర్యటన సాగించారు.

నవతెలంగాణ -కొండపాక

ఎర్రవెల్లి ఫాంహౌజ్ నుంచి కేసీఆర్ కరీంనగర్‌కు రోడ్డు మార్గం గుండా భారీ కాన్వాయ్ బయలుదేరగా దారిపొడవునా జనం నీరాజనం స్వాగతం పలికారు. కుకునూరుపల్లి, కొండపాక మండలం దుద్దెడ వద్ద రాజీవ్ రహదారి పక్కన బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు కేసీఆర్‌కు అభివాదం చేస్తూ జై జైలు కొట్టారు. కెసిఆర్ కు



కార్యకర్తలు ఘన స్వాగతం పలుకగా బస్సు లో నుంచి కెసిఆర్ కార్యకర్తలకు ప్రజలకు అభివాదం చేశారు. బి ఆర్ ఎస్ నాయకులు లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అనంతుల ప్రశాంత్ ,రాగల దుర్గయ్య, నూనె కుమార్ , గోనే శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు..!

అధికారుల తీరుపై గ్రామంలో విమర్శలు

అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని గ్రామస్తుల విజ్ఞప్తి

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని గూడెం గ్రామంలోని సర్వేనంబర్ 236 యందు అక్రమ నిర్మాణాలు తొలగించి జనవరి 5,2023న తహసిల్దార్ విజయ ప్రకాశ్ రావు సుమారు 7 ఎకరాల ప్రభుత్వ భూమిని చదును చేసి ప్రభుత్వాధికారులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామాభివృద్ధి అవసరాల దృష్ట్యా అధికారులు ప్రణాళిక రూపొందించి భూమిని అందజేయడానికి సంసిద్ధులయ్యారు. ప్రభుత్వాధికారులు స్వాధీనం చేసుకున్న భూమిలో గ్రామంలో కొందరు మళ్లీ అక్రమ నిర్మాణాలు చేపడుతూ భూమిని ఆక్రమించే యత్నం చేస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ప్రభుత్వ భూమిని అక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు చూసిచూడనట్టు వ్యవహరిస్తున్న తీరుపై గ్రామంలో విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించకుండా అక్రమ నిర్మాణాలపై సత్వరమే చర్యలు చేపట్టి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డిని వివరణ కోరగా ప్రభుత్వ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా ఏ నాటికైనా తొలగిస్తామని..ఎవరూ అక్రమ నిర్మాణాలకు పాల్పడి నష్టపోవద్దని తెలిపారు. అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు చేపడుతామని తహసిల్దార్ హెచ్చరించారు.

కాంగ్రెస్ నాయకులకు నిర్వాసితుల మొర

నీలం మధుకు మద్దతిస్తామని ప్రకటన

నవతెలంగాణ-గజ్వేల్



కడుపులో పెట్టుకొని కన్నబిడ్డల్లా చూసుకుంటానని నమ్మించి తమ భూములు గుంజుకున్నారని మల్లన్న సాగర్ నిర్మాణంలో భూములు కోల్పోయిన ఎర్రవల్లి భూనిర్వాసితులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఎన్నికల ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ నాయకుల ముందు నిర్వాసితులు సమస్యలు లేవనెత్తారు. గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మహమ్మద్ అంజాద్, కిష్టారెడ్డిలు పాల్గొన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అప్పటి ప్రభుత్వం భూమికి భూమి, ఇల్లు, చెట్టు పుట్టకు పుట్టకు అన్ని నమ్మించి కన్నతల్లి లాంటి ఉన్న ఊరును వల్లకాడు చేశారని ఇంటిలో అర్హులైన ప్రతివారికి నష్టపరిహారం ఇస్తామని నమ్మించి మోసం చేశారని తమకు రావాల్సిన నష్టపరిహారం ఇచ్చేవరకు తెగించి కొట్లాడుతామని భూ నిర్వాసితులు నాయకుల వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల నిర్మాణంలో భూ నిర్వాసితులకు కేసీఆర్ నమ్మించి మోసం చేశారని అన్నారు. మోసం చేయడంలో కేసీఆర్ మించిన వ్యక్తి ప్రపంచంలో లేడని భాస్కర్ అన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన్న భూ నిర్వాసితులకు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అండగా ఉండి రావాల్సిన నష్టపరిహారం అందిస్తారని భాస్కర్ అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాలలో ఐదు గ్యారంటీ పథకాలు అమలు చేస్తున్నారని, భూనిర్వాసులంతా ఏకతాటిపై నిలబడి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు మద్దతు ఇస్తామని నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నర్సింలు. మాజీ కౌన్సిల్ సభ్యులు సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, గజ్వేల్ నరసింహులు, జనార్దన్ రెడ్డి హర్షత్ శ్రీనివాస్ రాజశేఖర్ రెడ్డి రాజు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లకు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదు

నవతెలంగాణ-మద్దూరు



పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ బీఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం తప్పదని మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి అన్నారు. భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని. కోరుతూ గురువారం ఉమ్మడి మద్దూరు మండలంలోని జాలపల్లిలో ఇంటింటా తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలు నీరసంగా ఉన్నారని అన్నారు. 10 సంవత్సరాల బీజేపీ మతోన్మాద ఫాసిస్టు విధానాలతో దుర్మార్గపు రాజకీయాలకు పాల్పడుతుందని విమర్శించారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను బ్యాంకుల్లో అప్పులు ఎగ్గొట్టిన కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారన్నారు. పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలతో పాటు రాష్ట్రాలకు ఇచ్చినటువంటి విభజన హామీలు ఉక్కు పరిశ్రమ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీలు తదితర పరిశ్రమలు నెలకొల్పడంలో పూర్తిగా బీజేపీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి ఒక్కరి అకౌంట్లో రూ.15 లక్షలు జమ చేస్తామని చెప్పి ఆ వుసే లేదని ఇలాంటి మోసపూరిత బీజేపీని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి దోచుకున్న బీఆర్ఎస్ పార్టీలను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలన్నారు. ప్రజా సంక్షేమం కోరే కాంగ్రెస్ పార్టీని పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ధూల్మిట్ట మండల కన్వీనర్ వలబోజు నరసింహ చారి, మాజీ సర్పంచ్ లు బూర గంగాధర్, సిద్దిరాం రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి బందారం సాగర్, చెట్యాకరి వెంకటేశం, చెట్యాకరి ఆంజనేయులు, బంధారం సాయిలు, గుండెల్లి సంపత్ పాల్గొన్నారు.

బీజేపీని ఇంటికి సాగనంపాలి

హిందూ మజ్దూర్ సభ బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇదారి మల్లేశం

నవతెలంగాణ-సిద్దిపేట



గత ఎన్నికల్లో దేశ ప్రజలకి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను వంచించిన నరేంద్రమోడీని, బీజేపీనీ ఇంటికి సాగానంపాలనీ హిందూ మజ్దూర్ సభ బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇదారి మల్లేశం అన్నారు. గురువారం మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం పార్టీ శ్రేణుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడరు. మతోన్మాద ముసుగులో దేశాన్ని పరిపాలిస్తున్న భాజపా ను ఇంటికి సగనంపాలని, హిందూ, ముస్లింల మధ్య చిచ్చు పెట్టేందుకు భాజపా నాయకులు కుట్ర పన్నుతున్నారని, మేధావులను నిర్బంధించి జైళ్ళల్లో పెడుతున్నారన్నారు. మోడీ పాలనలో నిత్యావసర ధరలు పెరిగాయని, అభివృద్ధి పనులు చెయ్యని భాజపా కి ఎందుకు ఓటు వెయ్యాలని అన్నారు. మోడీ అధికారంలోకి వస్తే మనువాదన్ని, ఆర్ ఎస్ ఎస్ జెండాలను అమలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధు, కార్యదర్శి ఇదారి లక్ష్మణ్, జిల్లా నాయకులు రాకేష్, రాజు, అర్జున్ సింగ్, సుదర్శన్, మనోహర్ సింగ్, ఆనంద్, కనకయ్య, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు..

బస్తి దవాఖానను తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ఓ

నవతెలంగాణ-సిద్దిపేట



జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పట్టణంలోని కాలకుంట్ల కాలనీ బస్తి దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య కార్యక్రమాల పనితీరును, ల్యాబ్‌లో నిర్వహిస్తున్న పరీక్షలను, ఫార్మసీ స్టోర్లో మందులను పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉండి ఆరోగ్య సేవలు అందించాలని, ఓపి సంఖ్యను పెంచాలని, ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ క్లినిక్ లో మహిళలకు అన్ని రకాల పరీక్ష నిర్వహించి, అవసరం ఉన్నవారికి చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. రానున్న వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తల్లి బిడ్డల సంరక్షణ చర్యలు చేపట్టాలని, డ్రైడే శుక్రవారం రోజు మాత్రమే కాకుండా అన్ని రోజులు డ్రై డే గా పాటించాలన్నారు. జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాల ద్వారా సేవలందించిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ ఎంట్రీస్ చేసుకోవాలని, టెలిమెడిసిన్ ద్వారా మరిన్ని సేవలు ప్రజలకు కల్పించవచ్చని తెలిపారు. మనకిచ్చిన హెల్త్ ఇండికేటర్స్ టార్గెట్లను 100 శాతం పూర్తయ్యే విధంగా ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని, ఆరోగ్య సిబ్బంది డ్రెస్ కోడ్ తప్పకుండా పాటించాలని అన్నారు. సమయపాలన పాటించని వారిపైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వినోద్ బాబ్జి, డాక్టర్ శ్రీకాంత్ ప్రోగ్రామ్ ఆఫీసర్ , వైద్య అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మెదక్ ఎంపి ఎన్నికలో నీలం మధు గెలుపు ఖాయం

నవతెలంగాణ-మర్కుక్



మెదక్ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు బారి మెజారిటీతో గెలువడం ఖాయమని వరదరాజ్ పూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షులు డీలర్ కిష్టయ్య అన్నారు. గురువారం ఆయన నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ సోనియమ్మ రుణం తీసుకునే సమయం వచ్చిందన్నారు. 10 సంవత్సరాల పాలనలో ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ కుటుంబ పాలన, ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తూ, ప్రజా సమస్యలను గాలికొదిలిందన్నారు. గత 10 సంవత్సరాలలో గజ్వేల్ ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు ఒక్కసారి కలవని చేతకాని కేసీఆర్ అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే విజయం సాధిస్తుందని ,కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అర్హులైన పేద ప్రజలకు న్యాయం జరగలేదన్నారు.ధనదాహంతో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతుందన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ప్రభుత్వ మద్దతు ధర

డీఆర్డీఓ జయదేవ్ ఆర్య

నవతెలంగాణ-నంగునూరు



రైతులు దళారుల బారిన పడకుండా తాము పండించిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని డీఆర్డీఓ జయదేవ్ ఆర్య అన్నారు. గురువారం మండలంలోని రాంపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి ఏపీఎం లింగంతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు పడకుండా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా వడ్ల కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలన్నారు. వడ్లు కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందవచ్చన్నారు.ధాన్యం మిల్లులో అన్లోడ్ అయిన వేంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలనీ సీసీ మల్లేశంకు సూచించారు. డబ్బులు పడుతున్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీసీ మల్లేశం, వీఓఎ శ్రీశైలం, కమిటీ మెంబర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ బీజేపీ వస్తే రిజర్వేషన్లు తొలగింపు

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేఆర్ భీమసేన

నవతెలంగాణ-రాయపోల్



రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీకి 400 స్థానాలు వస్తే రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లు తొలగిస్తామని మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసి దళిత బహుజనులను చట్టసభలకు దూరం చేయాలని కుట్రతో బిజెపి ఎన్నికలలో పోటీ చేస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేఆర్ భీమసేన అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాయకముందు ఈ దేశంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీలను మనుషులుగా చూడలేదని బడి గుడిలోకి రానీయకుండా అంటరానితనం పాటించడం జరిగిందన్నారు. నరేంద్ర మోడీ బీసీ సామాజిక వర్గానికి చెందినవాడని చెప్పుకుంటాడు తప్ప ఆయనే ఓసి సామాజిక వర్గానికి చెందినవాడన్నారు. బిజెపి ప్రభుత్వం హిందూ మతోన్మాద ముసుగులో ఓట్లు అడగడానికి వస్తున్నారు తప్ప దేశ ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి,ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పడం లేదన్నారు. దేశ జనాభాలో అధిక శాతం హిందువులే ఉంటారని అలాంటి హిందువుల మధ్యనే విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా బిజెపి పార్టీ వ్యవహరిస్తుందన్నారు. దుబ్బాక ఉప ఎన్నికలలో గెలుపొందిన రఘునందన్ రావు కూడా ఎన్నో హామీలను ఇచ్చి అబద్ధ ప్రచారాలు చేసి గెలుపొందడం జరిగిందని,అది గుర్తించిన ప్రజలు ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో గుణపాఠం చెప్పడం జరిగిందన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి హామీలను అమలు చేయకుండా ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకుందన్నారు. కవులు, రచయితలు, ఉద్యోగులు, యువకులు సబ్బండ వర్గాలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట కోఆప్షన్ సభ్యులు కలిమొద్దీన్, బీఆర్ఎస్ నాయకులు ఆస బాబు, జక్కుల రాజు, చింతకింది మంజూర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నలారీల పట్టివేత

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఐదు లారీలను పట్టుకున్నట్టు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం చిన్నకోడూరు మండలం రాముని పట్ల గ్రామ శివారులోని రాజీవ్ రహదారి, మందపల్లి గ్రామ శివారులలో రెండు లారీలు, సిద్దిపేట పట్టణ శివారు రాజీవ్ రహదారి శివకాంట వద్ద మూడు లారీలలో డ్రైవర్లు ఎలాంటి ప్రభుత్వ అనుమతి వేబిల్ లేకుండా అక్రమంగా ఇసుక హైదరాబాద్ తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిద్దిపేట టూ టౌన్, చిన్నకోడూర్ పోలీసులతో కలసి వెళ్లి పట్టుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445, 8712667446, 8712667447 నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

పకడ్బందీ భద్రతకు ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-బెజ్జంకి



ఎన్నికల్లో కట్టుదిట్టమైన భద్రతకు ప్రత్యేక ఏర్పాటు చేశామని ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని లక్ష్మిపూర్, వీరాపూర్, తోటపల్లి గ్రామాల్లోని ప్రధాన రోడ్లపై ఎస్ఐ క్రిష్టారెడ్డి అధ్వర్యంలో కేంద్ర బలగాలతో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

నీలం గెలుపు ఖాయం



నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి మధు గెలుపు ఖాయమని టిపిసిసి సెక్రెటరీ గాడి పల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. 21వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, మంద పాండు, బాల్ రెడ్డి, శామ్యూల్, ఫయాజ్, సలీం, పాల్గొన్నారు. 20వ వార్డులో డిసిసి జనరల్ సెక్రెటరీ ఎండి షాబుద్దీన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు గంప మహేందర్, బొమ్మల యాదగిరి, షాబుద్దీన్ లు మాట్లాడుతూ ప్రజల స్పందన చూస్తే బాగుందని, ప్రజలందరూ మరోసారి కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్, ఎండి హర్షద్, పరశురాముల, కలీం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. 37వ వార్డులో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని వార్డ్ నాయకులు బొమ్మల ప్రవీణ్, బుర్క సందీప్ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నక్క రాకేష్, ముక్క బాబు, పుట్ల యేసు, రాజలింగం, సామల నర్సింలు, చర్లపల్లి ప్రవీణ్, దువ్వల వంశీ, చరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు శాంతియుతంగా జరుపుకోవాలి : సీఐ శ్రీను



నవతెలంగాణ-చేర్యాల

ఎన్నికలు ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని చేర్యాల సిఐ శ్రీను కోరారు. గురువారం మద్దూరు, దూల్మిట్ట, మండలాల్లోని నర్సాయపల్లి, కొండాపూర్, గ్రామాలలో పోలీసులు కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి ఒక్కరికి జన్మ హక్కు అని. ఓటు అనేది ఒక వజ్ర ఆయుధమని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మద్దూరు, చేర్యాల, కొమురవెల్లి, ఎస్సైలు షేక్ యూనిస్ అహ్మద్ అలీ, దామోదర్, నాగరాజు, కేంద్ర బలగాలు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి

- నీలం మధుకు మద్దతుగా సిపిఎం ప్రచారం



నవతెలంగాణ-కొండపాక

సిపిఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి నీలం మధుకు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సిపిఎం నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విశ్వనాథపల్లి, రవీంద్ర నగర్, వెలికట్ట గుంటూరు వాడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్మికులతో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అమ్ముల బాల నరసయ్య మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ కోసం చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాజ్యాంగాన్ని మార్చాలని ఆలోచనలో ఉన్న బీజేపీని ఓడించాలని ఉపాధి కార్మికులను కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మూడోరోజు కనకాచారి కొమురవెల్లి కనకయ్య అమ్ముల పరుశరాములు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసరి లింగారావు, నాయకులు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అనంతుల నరేందర్, పి ఎ సి ఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ మెరుగు ప్రభాస్, వడ్లకొండ రవీందర్, అమ్ముల కిషన్ ,దొమ్మాట మహేష్ ,ఆరుట్ల బాబు, కొమురయ్య ,కనకయ్య ,రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు

వేతనాలపై చర్చలు సఫలం

నవతెలంగాణ-సిద్దిపేట

రైస్, పారా బాయిల్డ్ మిల్ వర్కర్స్ యూనియన్ బహుజన కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో వేతనాల పెంపుపై చర్చలు సఫలం అయ్యాయని బహుజన కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర నాయకులు సిహెచ్ యాదగిరి, దబ్బేట ఆనంద్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిల్లుల యజమానుల అసోసియేషన్ నేతలు కొమురవెల్లి చందు, బాలకృష్ణ రావు, శివుడు, విష్ణుమూర్తి, వీరేశంతో కార్మిక సంఘం నేతలు వేతనాల పెంపుపై చర్చలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. చర్చల్లో ఉన్న వేతనాల పైన 17 శాతం వేతనాలు పెంచుతామని నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. ప్రస్తుత సమాజంలో కార్మికుల కుటుంబ పోషణ కోసం అనేక రకాల ఇబ్బందులను పడుతున్నారని, కార్మికుల ఇబ్బందులను చూసి మిల్లు యాజమాన్యులు, అసోసియేషన్ నేతలు సానుకూలంగా స్పందించడం నిజంగా సంతోషకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం ప్రతినిధులు దుర్గయ్య, కనకయ్య, చంద్రం, నరసింహారెడ్డి, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు

ఉపాధి కూలీల శ్రమదోపిడి చేస్తున్న ప్రభుత్వం

- డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



నవతెలంగాణ-వర్గల్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలా శ్రమను ప్రభుత్వం దోపిడీ చేస్తుందని డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు. మండలంలోని మైలారం, చంద్ ఖాన్ మక్త, లింగారెడ్డి పల్లి, గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న పని ప్రదేశాలను సందర్శించారు. కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తూ రాజ్యాంగాన్ని మార్చుతాం అంటున్న బీజేపీ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు.

విద్యుత్ ఘాతంతో పాడి గేదె మృతి



నవతెలంగాణ-మద్దూరు

విద్యుద్ఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని రేబర్తి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బద్దిపడిగా అనిల్ రెడ్డి అనే రైతు తనకున్న పాడి గేదెను పొలంలో మేపుతుండగా ఎల్టీ లైన్ కిందపడి ఉండడంతో ఒక్కసారిగా విద్యుద్ఘాతంతో పాడి గేదె మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. రైతుకు 70 వేల రూపాయల నష్టం వాటిల్లినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన డిఆర్డిఓ



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామంలో ఉపాధి హామీ పనులను డిఆర్డిఓ బాలకృష్ణ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలు ఉదయం వచ్చి త్వరగా పనులు ముగించుకొని వెళ్లాలని ఆయన సూచించారు. అనంతరం గ్రామంలోని నర్సరీ నీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈసీ పరశురాం, టి ఏ వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శి జాదవ్ మాధవ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జిని కలిసిన మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జ్ గా నూతనంగా వచ్చిన సాయి రామా దేవిని మర్యాదపూర్వకంగా కలిసి నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి తెలిపారు. గురువారం జడ్జిని కలిసి పుష్ప గుచ్చాన్ని అందించారు.

లైబ్రరీ ప్రోగ్రాం పై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-గజ్వేల్ : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీపీ ఎస్ ప్రజ్ఞాపూర్ నందు నందు రూం టూ రీడ్ లైబ్రరీ ప్రోగ్రామ్‌లో బాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం పాఠశాల లైబ్రరీ కోఆర్డినేటర్ సునీత వాలంటీర్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాన్ని గత నెల ఏప్రిల్ 28 నుంచి ఈ నెల 9 వరకు నిర్వహించడం జరిగింది.ఈ సమ్మర్ క్యాంప్ లో పిల్లలకి రీడింగ్, అక్షరాలు, పదాలు, వాక్యాలకు తేడాను తెలుసుకోవడం, పేరెంట్ క్యాలెండర్ ఆక్టివిటీస్, వర్క్ షీట్ ఆక్టివిటీస్ చేయడం, డ్రాయింగ్ వేయడం వంటివి చేయించారు. అంతే కాకుండా పిల్లలు స్వంతంగా రోల్ ప్లేస్ చేయడం, స్వంతంగా కథను రాయడం వంటివి చేశారు. అదేవిధంగా యోగాలో చిన్న చిన్న ప్రక్రియలను చేయించడం, మెడిటేషన్ చేయించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్ ఉపాధ్యాయులు ప్రేమలత, వెంకటమ్మ, బాలస్వామి పర్యవేక్షణలో ఆనందంగా సంతోషంగా పాల్గొన్నారు.

బీజేపీ కబంధ హస్తేల నుంచి దేశాన్ని కాపాడుకుందాం

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యం అడివయ్య



నవతెలంగాణ-కొమురవెల్లి

బీజేపీ కబంద హస్తలనుండి దేశాన్ని కాపాడుకునేందుకు, తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిన బీజేపీని ఓడించి మోడీని ఇంటికి పంపేందుకు ప్రజలంతా సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యం అడివయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్, అత్తిని శారదా పిలుపునిచ్చారు. గురువారం కొమురవెల్లి సిపిఎం కార్యాలయంలో "బీజేపీ బంధీఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం" అనే బుక్ లెట్‌ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో తిండి లేక 10కోట్ల మంది అల్లాడుతుంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు మోడీ పాలనలో వ్యవసాయం, పరిశ్రమలు దెబ్బతిన్నాయని, నిరుద్యోగం పెరిగిందన్నారు. నిత్యావసర సరకుల ధరలు రూ. 300 శాతం పెంచి పేద, మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురిం చేస్తున్నారని తెలిపారు. స్విస్ బ్యాంక్లో ఉన్న అవినీతి సొమ్ము తీసుకువచ్చి దేశంలో ఉన్న ప్రతి ఒక్కరి అకౌంట్ లో రూ. 15లక్షలు వేస్తామని చెప్పి ఎందుకు వేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిఎస్టీ తీసుకువచ్చి ప్రజలపై భారాలు వేసి సంపన్నులకు లక్షల కోట్ల రాయితీ ఇచ్చే హక్కు మోడీకి ఎక్కడిదని ప్రశ్నించారు. పేదరికం తగ్గిందని చెపుతున్న మోడీ 81కోట్ల మందికి ఉచిత బియ్యం పంపిణి ఎందుకు చేయాల్సి వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు 2014వరకు రూ. 55లక్షల కోట్లు అప్పు చేస్తే, మోడీ పరిపాలించిన 10ఏండ్ల కాలంలో రూ. 113లక్షల కోట్ల అప్పు చేశారని, మోడీ పుణ్యాన దేశంలో ప్రతి ఒక్కరి తలపై రూ. 1,02,000 రూపాయల అప్పు పడిందని అన్నారు. మోడీ ప్రభుత్వం కార్మికులకు రోజు వారి కనీస వేతనం రూ.178రూపాయలు ఉంటే సరిపోతుందని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4లేబర్ కోడ్లుగా మర్చి కార్మికుల హక్కులను కాలరస్తుందని అన్నారు. ఎం.వీ యాక్ట్ 2019చట్ట సవరణ చేసి 16కోట్ల మంది రవాణా కార్మికుల ఉపాధి దెబ్బతీసిందని అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణ రాష్ట్రంలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు.10 లక్షల ప్రాథమిక ఉప వైద్య కేంద్రాలు ఉండాల్సిన చోట కేవలం లక్షా నలభై ఆరు కేంద్రాలతో అందరికి వైద్యం ఎలా సాధ్యం అవుతుందని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 కల్పించిన భావ ప్రకటన స్వేచ్చను కాలరస్తున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వ వైఫల్యాలనుండి ప్రజల దృష్టిని మరలించడానికి ఆర్ఎస్ఎస్, బీజేపీలు మతాన్ని వాడుకుంటున్నాయని, మతపరమైన విభజన సృష్టించి హిందువుల ఓట్లు కోసం ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు.కేంద్రం నుండి రావాల్సిన నిధుల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని విమర్శించారు తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇచ్చే ఐటిఐఆర్ బయ్యారం ఉక్కు కర్మాగారం, లాంటి ప్రాజెక్టుల ఏర్పాటుకు 10ఏండ్ల కాలంలో ఎందుకు ప్రయత్నం చేయలేదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో 10 ఏండ్ల కాలంలో ఒక్క జాతీయ పరిశ్రమ ఎందుకు స్థాపించలేదో బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఇప్పటి వరకు ఇక్కడ ఎంపీ లు గెలిచినా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఏనాడూ ప్రయత్నం చేయలేదన్నారు. ఎంపీలుగా ఉన్నప్పుడు నియోజకవర్గాన్ని పట్టించుకోలేని నాయకులకు ఓట్లు అడిగే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. భువనగిరి నియోజకవర్గంలో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం ను ప్రజలు ఆదరించాలని అన్నారు. సిపిఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తెలు ఇస్తారి, తడూరి మల్లేశం, నాయకులు కర్రోళ్ల ఎల్లయ్య, సార్ల యాదయ్య, నూకల శ్రీనివాస్, సార్ల నర్సింలు, రాజేశ్వర్, నవీన్ పాల్గొన్నారు.

రైతు, కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ మోడీని ఓడించండి

- మెదక్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించాలి
- సిఐటియు జిల్లా సదస్సులో రాష్ట్ర ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ మల్లికార్జున్,
- డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

కేంద్రంలోని బీజేపీ, కార్పొరేట్ మోడీ ప్రభుత్వం రైతులకు కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు చేసిందని, సామాన్య ప్రజలపై ధరలు పెంచి మోయలేని భారం మోపిందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, డిసిసి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని, సిఐటియు దేశవ్యాప్తంగా ఇండియా బ్లాక్‌ను బలపరుస్తుందని, మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని పిలుపునిచ్చారు. సిఐటియు సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో 'పార్లమెంట్ ఎన్నికలు కార్మిక వర్గం కర్తవ్యం సదస్సు' నిర్వహించారు. ఈ సదస్సుకు జె. మల్లికార్జున్, డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసిందని, రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు రూపొందించి రైతుల పోరాటానికి దిగి వచ్చి రద్దు చేసిందని విమర్శించారు. కార్మికుల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఎన్నికల సభలలో ప్రధాని మాట్లాడుతున్నారని అన్నారు రిజర్వేషన్ రద్దు చేసే విధంగా కేంద్ర మంత్రులు మాట్లాడుతున్నారని అన్నారు కార్పొరేట్ సంస్థలకు 30 నుంచి 22 శాతం పన్నులు తగ్గించి సామాన్య ప్రజలపై పన్నుల భారం పెంచిందని అన్నారు దేశంలో ఆదాయ అసమానతలు పెరిగాయన్నారు. కార్పొరేట్ సంస్థల కోసం పనిచేసే బిజెపి, మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు రాబోయే కాలంలో ఇండియా బ్లాక్ ప్రభుత్వంలో వేతనాలు సౌకర్యాల కోసం పోరాటం చేసి సాధించుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంద బోయిన ఎల్లయ్య, కాముని గోపాలస్వామి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ స్వామి, వేణుగోపాల్ రవి బాల లక్ష్మి, యాదగిరి నరసింహులు కనుకయ్య హౌసింగ్ బోర్డ్ మాజీ చైర్మన్ భూమిరెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని యాదగిరి, సర్దార్ ఖాన్ నగేష్ దశరథ్ స్వామి మహాలక్ష్మి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మోడీ అంటే మోసం.. కేసీఆర్ అంటే నియంతృత్వం

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ
- ప్రజా ప్రభుత్వానికి బలాన్నిచ్చే కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపు



నవతెలంగాణ-బెజ్జంకి

మోడీ అంటే మోసమని. కేసీఆర్ అంటే నియంతృత్వమని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి అన్నారు. ఇండియా కూటమి కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని సీపీఐ, కాంగ్రెస్, సీపీఐ(ఎం) శ్రేణులతో కలసి గురువారం మండల కేంద్రంలో బ్యాలెట్ నమూనాతో చాడ వెంకట రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం స్థానిక నర్మద గార్డెన్ యందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చాడ వెంకట రెడ్డి మాట్లాడారు. పదేళ్ల బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు పరిపాలన సాగించి నియంతృత్వంతో ప్రజలను నిర్బంధించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసాయన్నారు. ఎన్నికల్లో బీజేపీ హఠావో. దేశ్‌కో బచావో నినాదం తీసుకుని బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం బండి సంజయ్ ఏమీ చేయలేదన్నారు. ఇండియా కూటమితోనే దేశంలో ప్రజాస్వామ్యం బతుకుతుందన్నారు. సమిష్టిగా పనిచేసి ప్రజా ప్రభుత్వానికి బలాన్నిచ్చే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలింపించాలన్నారు. సీపీఐ కరీంనగర్,సిద్దిపేట జిల్లాల కార్యదర్శులు మర్రి వెంకట స్వామి, మంద పవన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు పోతిరెడ్డి వెంకట రెడ్డి, అన్నాడి మల్లారెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లాధ్యక్షుడు సంగెం మధు, ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి బోనగిరి మహేందర్, న్యాలపట్ల రాజ్, సీపీఐ(ఎం)నాయకుడు బోనగిరి లింగం,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లాధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజ శేఖర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శానగొండ శ్రవణ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణీ పోచయ్య, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,నాయకులు ఐలేని శ్రీనివాస రెడ్డి, జెల్లా ప్రభాకర్, మెట్ట నాగారాజు, బొనగం రమేశ్, ఏఐవైఎఫ్ మండలాధ్యక్షుడు దొంతం 'వేణి మహేశ్, అంతటి రాకేశ్, బాలమల్లు, బైరి లచ్చయ్య, మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలి

- పనిమంతునికే పట్టం కట్టాలి.
- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



నవతెలంగాణ-తొగుట

తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్, బీజేపీ డోఖా చేశాయని, ఎంపీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పిలు పునిచ్చారు. గురువారం ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు వెంకట్రావుపేట గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు మజ్జిగ పంపిణీ చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాతే అభివద్ధి, సంక్షేమం ముందుకు వెళ్లిం దన్నారు. గండ కరువులో కూడవెల్లి వాగులోకి గోదావరి జలాలు పారించిన కేసీఆర్‌కు అండగా నిలవాలన్నారు. కలెక్టర్‌గా విశేష పరిపాలన అనుభవం ఉన్న వెంకట్రామిరెడ్డితో ఎంతో సాధ్యమౌవుతుందని తెలిపారు. విద్యావంతుడుగా, జిల్లా కలెక్టర్‌గా పేరు గాంచిన మెదక్ ఎంపీ అభ్యర్థి పి.వెంకట్రామరెడ్డికి భారీ మెజారిటీ అందించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, బూత్ అధ్యక్షులు డబ్బికారి పెంటోజీ, పిట్ల వెంకటయ్య, యూత్ అధ్యక్షుడు ఎంగలి రాజు, నాయకులు బండారు స్వామి గౌడ్, సుతారి రాములు, ఈదుగాళ్ల పర్శరాములు, పాత్కుల బాలేష్, పిట్ల వెంకటేష్, తుప్పతి లింగం, కనకయ్య, అశోక్, జహంగీర్, గణేష్, నాగయ్య, రాములు, లక్ష్మణ్, రాంబాబు, బాలరాజు, రమేష్, శేఖర్, ఆంజనేయులు, చింటూ, మధు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అసమర్థత పాలనతోనే కరువు

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ అసమర్థత పాలన వల్లనే తెలంగాణలో కరువు వచ్చిందని గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ అబద్దాలతో అధికారంలోకి వచ్చి కరువు తెచ్చిందన్నారు. కేసీఆర్ పదేళ్ల పరిపాలనలో తెలంగాణ సస్యశ్యామలంగా ఉండేదని, ప్రస్తుతం చెరువులన్నీ నీళ్ల లేక వట్టి పోతున్నాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీని గెలిస్తే తెలంగాణ హక్కుల కోసం పోరాడుతారని అన్నారు. మన గ్రామానికి డబుల్ రోడ్డు నిర్మాణనికి గత కేసీఆర్ ప్రభుత్వం 9 కోట్ల80 లక్షల రూపాయలు కేటాయిస్తే ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా రద్దు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ చాడా శ్రీనివాస్ రెడ్డి, బారాస మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో అప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, నాయకులు సత్తిరెడ్డి, ముత్యం గౌడ్, అశోక్, స్వామి అగయ్య సత్య గౌడ్, రామ గౌడ్, వడ్ల నరేష్, రాజు, రాములు గౌడ్, బాలయ్య, అంజిరెడ్డి, భూపతి, నర్సింలు, కొండల్‌రెడ్డి, రమేష్, రాజు పాల్గొన్నారు.

దూల్మిట్ట ఫోటోగ్రాఫర్ మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మద్దూరు: దూల్మిట్ట మండల నూతన ఫోటోగ్రాఫర్స్ మండల కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దొంతుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా తాడెం సతీష్, ఉపాధ్యక్షుడు ఆరే అరవింద్, కోశాధికారి గొట్టపర్తి పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొండూరి సతీష్, కార్యదర్శి గుంటుపల్లి నాగేష్‌లతో కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ పురుషోత్తం, నరేందర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎఫ్ఎం షౌకత్ అలీ, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి బూరుగు శంకర్, పిఎసిఎస్ డైరెక్టర్ కాటం బాలయ్య లతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని. అధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి ఫసి మహమ్మద్, బూరుగు రాజు, గొట్ట పరమేశ్వర్, బోయిని రాంబాబు, నీరటి కిషోర్, ఎండి నవీద్, నయ్యర్, సిరాజ్, సంజీవులు, చిలుక పరుశరాములు, పాల్గొన్నారు

కేసీఆర్‌ను దూరం చేసుకుని ప్రజలు బాధపడుతున్నారు

- బీఆర్ఎస్ ఎన్నారై సెల్ వ్యవస్థాపక అధ్యక్షులు అనిల్ కుర్మాచలం



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను దూరం చేసుకున్న ప్రజలు ఇప్పటికీ ఎంతో బాధపడుతున్నారని బీఆర్ఎస్ ఎన్నారై సెల్ వ్యవస్థాపక అధ్యక్షులు అనిల్ కుర్మాచలం అన్నారు. గురువారం హరీశ్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ఎన్నారై సెల్ నాయకులు మాట్లాడారు. కష్టపడే తత్వం ఉన్న హరీశ్ రావుకు తోడుగా బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపిస్తే మెదక్ పార్లమెంటు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. గత పదేండ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందించి అమలు పరిచారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్థానాలలో పార్టీని గెలిపించేందుకు అన్ని నియోజకవర్గాలలో తిరుగుతూ, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని వేడుకుంటున్నామని తెలిపారు.

వెంకట్రామిరెడ్డి ప్రజా సేవకే అంకితం

- మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ప్రజాసేవకే అంకితం అవుతారని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. మాజీ కలెక్టర్‌గా గజ్వేల్ నియోజకవర్గానికి సేవలందించినట్టు ఆయన గుర్తు చేశారు. ఎంపీగా గెలిస్తే మరింత అభివృద్ధికి తోడ్పడతారని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్‌కు ఎక్కువ స్థానాల ఇవ్వాలని ప్రజలను కోరుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం మసిరెడ్డి తండా గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జాటోత్ రాజు నాయక్, మోహన్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణను కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. వినోద్ కుమార్ కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప, బండి సంజయ్ చేసిందేమీ లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జాటోత్ రవి నాయక్, సత్యం నాయక్, రమేష్, జగన్, రాజు, బీఆర్ఎస్ కార్యకర్తలు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివద్ధి సాధ్యం

- కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని నెంటూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలోని ఉపాధి కూలీలు పనిచేస్తున్న పని ప్రదేశాలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ప్రచార కమిటీ ఛైర్మెన్ నిమ్మ రంగారెడ్డి మాట్లాడుతూ.. ఉపాధి హామీ చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం నీరుగారుస్తోందని అన్నారు. కాంగ్రెస్‌కి ఓటు వేస్తేనే పేదలకు మంచి జరుగుతుందని అన్నారు. ప్రతీ ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండల్ గౌడ్, కష్టా రెడ్డి, కుమార్ గౌడ్, మురళి గౌడ్, అజీజ్ ఉమర్, రెహమాన్, మల్లేష్ యాదవ్ తందితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



నవతెలంగాణ-కొండపాక

మండలంలోని దుద్దెడ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుండి జిల్లా సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు, మాజీ దుద్దెడ సర్పంచ్ ఆరెపల్లి మహాదేవ్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జిల్లా డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డ్ మెంబర్ కొమ్ము స్వామి, బీఎస్పీ నాయకుడు కొమ్ము లక్ష్మణ్, చినర్సు కర్ణాకర్, బాకీ రవి, పల్లె రాజశేఖర్, రొడ్డ ప్రవీణ్, పల్లె స్వామి, కొమ్ము నర్సింలు ,అరుణ్, కర్ణాకర్, సాయి, పల్లె రాజు ,బాలకష్ణ, నాగరాజు, నరేష్, కృష్ణ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోహెడ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ - హవేలీ ఘనపూర్



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రాజపేట్,హవేలీ ఘనపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో ఐదు గ్యారంటీ పథకాలు అమలు అవుతున్నాయని, ప్రతిపక్షాలు ఆరు గ్యారంటీలలో విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని అమలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు, మల్లేష్,గణేష్, ప్రవీణ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులు అంతా కాంగ్రెస్ వెంట : బానోతు

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలంలోని మల్చేర్ తండా గిరిజనులంతా కాంగ్రెస్ స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారని గ్రామ శాఖ అధ్యక్షుడు బానోతు రవీందర్ అన్నారు. గురువారం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలంతా ఆనందంగా ఉన్నారని అన్నారు. కరీంనగర్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బానోత్ గోపాల్, దామోదర్, బానోత్ రాజు, గుగులోతు రాజు, బానోత్ ఇళ్ల, ఈర నాయక్, కమల్, శంకర్, రమేష్, మున్నా నాయక్, తదితరులు, పాల్గొన్నారు.

మోడీని గద్దె దించాలి

మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జక్కుల రాజు

నవతెలంగాణ-గజ్వేల్



సమాజాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలు చేస్తున్న మోడీని గద్దె దించాలని, ఈ సారి బీజేపీకి ఓటు వేయొద్దని, దళిత సమాజాన్ని ప్రజాస్వామిక వాదులను ఎస్సీ ఎస్టీ బీసీలను పిలుపునిస్తున్నామని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జక్కుల రాజు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మారుస్తామని, రిజర్వేషన్లు ఎత్తివేస్తామని పదే పదే ప్రకటిస్తున్న మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో రూ.12 లక్షల కోట్లను వసూలు చేసి రాష్ట్రానికి నిధులు నిధులు ఖర్చు చేయలేకపోయారన్నారు. అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి అధికారంలో వచ్చినప్పటి నుండి బ్యాంకులను లూటీ చేసిన బడా బాబులకు బ్యాంకు అప్పులను రద్దు చేయడం ద్వారా రూ. 16 లక్షల కోట్లను అంబానీ లాంటి కంపెనీలకు దోచి పెట్టాడన్నారు. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లను ఎత్తి వేసేందుకు అట్టు చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ కొండపాక మండల డైరెక్టర్ మెరుగు బాల నర్సయ్య, నియోజకవర్గ నాయకులు గంగాల మల్లేశం, మాల మహానాడు జిల్లా జనరల్ సెక్రెటరీ తాడెం కష్ణ నియోజవర్గ నాయకులు బోనాల నర్సింలు, మండల అధ్యక్షుడు బోనాల బాలకష్ణ, జప్తి నాచారం సర్పంచ్ ముస్తాల కనకయ్య, మండల నాయకులు దర్గా సాయి, తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో చెల్లని కేసీఆర్ తెలంగాణలో ఎలా చెల్లుతారు

- రఘునందన్ రావు

నవతెలంగాణ- దుబ్బాక



కామారెడ్డిలో చెల్లని కేసీఆర్ తెలంగాణలో ఎలా చెల్లుతాడని బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు అన్నారు. 'కేసీఆర్ అంటేనే అబద్ధం' అని ,గెలవడం చేతకాక ప్రజల్ని మోసం చేయాలని కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. దుబ్బాక మండల పరిధిలోని హబ్సిపూర్ అంబేద్కర్ విగ్రహ చౌరస్తా నుండి పురపాలిక కేంద్రంలోని బస్టాండ్ వద్దకు బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావుకు మద్దతుగా బీజేపీ శ్రేణులు గురువారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రఘునందన్ రావు మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా గెలిచాకే దుబ్బాకలో బస్టాండ్ కట్టించానని,తన శ్వాస దుబ్బాక ప్రజల సేవ కే అంకితమన్నారు.డిపాజిట్ రానోళ్ల రిబ్బన్లు కట్ చేస్తుంటే ఎమ్మెల్యే ఏం చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం వెంకట్రామారెడ్డి తిన్నదంతా కక్కిస్తానని హెచ్చరించారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి అంబటి బాలేష్ గౌడ్,కిష్టమ్మగారి సుభాష్ రెడ్డి,అరిగె కృష్ణ,ఎస్ఎన్ చారి,చింత సంతోష్ కుమార్,తిరుమల్ రెడ్డి, సుంకోజు ప్రవీణ్ కుమార్,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

దొరల కుటుంబాల అభివృద్ధికే బోయినపల్లి ప్రణాళికలు

నవతెలంగాణ-బెజ్జంకి

కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా ఉండ రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని విస్మరించి దొరల కుటుంబాల అభివద్ధికే ప్రణాళికలు రూపొందించాడని యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మంకాల ప్రవీన్ గురువారం ఆరోపించారు .కుల, మత, వర్గ విబేధాలకు తావులేకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ సమన్యాయంతో పరిపాలన సాగించే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రవీన్ స్పష్టం చేశారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలిపించి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను అయన విజ్ఞప్తి చేశారు.

ఎంపీగా బోయినపల్లిని గెలిపించాలంటూ ప్రచారం

నవతెలంగాణ-బెజ్జంకి

తిమ్మాయిపల్లి గ్రామంలో కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్ కుమార్‌ను గెలిపించాలంటూ బీఆర్ఎస్ శ్రేణులు గురువారం ఉపాధి కూలీలను కలిసి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకుడు నాగారాజు, స్థానిక నాయకులు దేవనబోయిన పోచయ్య, సంతోష్, సురేందర్, నరేందర్, స్వామి, మేకల శ్రీకాంత్, యాదగిరి, రమేష్, శ్రీనివాస్, కల్లూరీ రమేష్, నరేందర్, రామ్మోహన్, కవ్వ ప్రశాంత్, కవ్వ శ్రీనివాస్ రెడ్డి, ఔచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. తెలంగాణ ప్రశ్నించే గొంతుక బోయినపల్లి వినోద్ కుమార్‌కు ఓట్లేసి గెలింపించాలని బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడు కల్లూరీ రవి ప్రజలను విజ్ఞప్తి చేశారు.

మహిళలకు పెద్దపీట వేసిన కేసీఆర్

నవతెలంగాణ-గజ్వేల్

గత ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేశారని కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలను విస్మరిస్తున్నారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దుంబాల అరుణ భూపాల్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. వెంకట్రాంరెడ్డి కృషితో గజ్వేల్ ఎంతో అభివృద్ధి చెందిందని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు యాదమ్మ మంజులా రెడ్డి, శ్రీలత, సుజాత, ఫర్హానా, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను అందజేసిన ఎస్ ఐ చంద్రమోహన్

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోగొట్టుకున్న రెండు సెల్ ఫోన్‌లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి స్థానిక ఎస్ఐ చంద్రమోహన్ గురువారం బాధితులకు అందజేశారు. ఈసందర్భంగా ఎస్ఐ చంద్రమోహన్ మాట్లాడుతూ జగదేవపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ మరియు నాగరాజు కొద్ది రోజుల క్రితం తన సెల్ ఫోనులను పోగొట్టుకున్నారు. దీంతో వారు జగదేవపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ ఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది జి.రమేష్ సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ యాప్‌లో సెల్ ఫోన్ వివరాలు నమోదు చేసి బ్లాక్ చేశారు. అనంతరం పోగొట్టుకున్న ఫోన్‌ను స్వాధీన పరచుకుని బాధితులకు అందించామన్నారు.

ప్రజా పాలనకు పట్టం కట్టండి : నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక

సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కారు అందిస్తున్న ప్రజా పాలనకు పట్టం కట్టి మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ దుబ్బాక మండల ఉపాధ్యక్షుడు కడుదూరి నరేందర్ రెడ్డి కోరారు. గురువారం దుబ్బాక మండల పరిధిలోని రగోత్తంపల్లిలో కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పలు సంక్షేమ పథకాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మధు ముదిరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బూత్ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, నాయకులు కడుదూరి భూపతిరెడ్డి, సర్వయ్యగారి నరేందర్ రెడ్డి, వెంకట్ గౌడ్, దేవీ రెడ్డి, సంజయ్, గౌరి బిక్షపతి, దుబ్బాగౌడ్, రాజిరెడ్డి, తిరుపతి రెడ్డి, నితిన్, దేవిరెడ్డి ,పలువురు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిధిలోని నిర్మల్ నగర్ గ్రామానికి చెందిన కొంత మంది నాయకులు వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఆయన బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో అశోక్, కనకరాజు, నరేష్, కర్ణాకర్, భిక్షపతి , పౌలు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయమన్నారు.

రోజు రోజుకు నీలం మధుకు పెరుగుతున్న ఆదరణ

నవ తెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు గ్యారంటీ పథకాల ద్వారా సిద్దిపేట జిల్లాలో మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లాలోని పలు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన గ్యారెంటీ ల గురించి ప్రజలకు వివరిస్తూ, 1 వ నంబర్, చెయ్యి గుర్తు మీద ఓటు వేసి నీలం మధు ని గెలిపియ్యాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులపై ప్రజలకు నమ్మకం లేకుండా పోయిందన్నారు. ఏడు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బొట్టు పెట్టు.. ఓటు పట్టు

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కుందన్వానిపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లింగంపల్లి సారయ్య దంపతులు గురువారం బొట్టు పెడుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేంద్రావును గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరిగి బొట్టు పెట్టి ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ హయాంలో ప్రజలంతా హ్యాపీగా ఉన్నారని అన్నారు. రాబోవు రోజుల్లో మంత్రి పోన్నం ఆధ్వర్యంలో గ్రామం మరింత అభివద్ధి చెందుతుందని అన్నారు. కాబట్టి రాజేందర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

సమిష్టిగా కృషి చేస్తేనే అభివృద్ధి

మండల అభివృద్ధికి సహకరించిన అధికారులు,ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు

ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్

నవతెలంగాణ-రాయపోల్

మండల పరిధిలోని అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేస్తేనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని అప్పుడే మండలం అభివృద్ధి బాటలో నడుస్తుందని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు విడతలవారీగా గత మూడు నెలలుగా జరిగిన అభివృద్ధి నిధులు సమస్యలపై నివేదిక రూపంలో సమావేశానికి తెలియజేశారు. అనంతరం ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎండాకాలం కావడంతో గ్రామాలలో విద్యుత్ సమస్యలు, మంచినీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాలు రావడం లేదని, సభ్యులు సభ దృష్టికి తీసుకురావడంతో త్వరలోనే వేతనాలు వచ్చే విధంగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్, మంచినీటి సౌకర్యం, నీడ వసతి కల్పించాలన్నారు. ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో రాయపోల్ మండలం 100 శాతం ఉత్తీర్ణత సాధించిందని విద్యాశాఖ అధికారులకు ఉపాధ్యాయులకు కతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అలాగే సర్పంచ్ల పదవీకాలం ఇప్పటికే ముగిసిందని ఎంపీటీసీల పదవి కాలం కూడా త్వరలో ముగిస్తుందని ఈ ఐదు సంవత్సరాల కాలంలో మాకు సహకరించిన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో గ్రామాలలో సమస్యలన్నీ పరిష్కరించి



రాయపోల్ మండల అభివద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలయ్య, సీనియర్ అసిస్టెంట్ ముత్తాలిఫ్, ఎంఈఓ నర్సమ్మ, వైద్యాధికారి డాక్టర్ మహారాజ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా, ఆర్ఐ భాను ప్రకాష్, ఎంపీటీసీలు వెంకటయ్య, లక్ష్మి, నాగలింగం, కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు..

విద్యాశాఖ కమిషనర్‌పై చర్య తీసుకోవాలి

టిఎస్ యుటిఎఫ్ సిద్దపేట జిల్లా అధ్యక్షులు షేక్‌వలి ఆహ్మద్

నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణం అయిన టెట్ వివాదం పరిష్కారం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖ కమిషనర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు షేక్ వలి ఆహ్మద్ డిమాండ్ చేశారు. గురువారం టిఎస్ యుటిఎఫ్ గజ్వేల్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సెప్టెంబర్లో అర్థాంతరంగా నిలిచిపోయిన పదోన్నతుల కొనసాగింపుకు ఆటంకంగా ఉన్న టెట్ పై ఉపాధ్యాయుల్లో ఏర్పడిన అనిశ్చితి తొలగించేందుకు ఎన్సీటిఈ నుంచి వివరణ తీసుకోవాలని పలుమార్లు ఉపాధ్యాయ సంఘాలు విజ్ఞప్తులు చేసినపుడు ఫిబ్రవరిలో క్లారిఫికేషన్ కోసం ఎన్సీటిఈకి లేఖ రాశామన్నారు. లేఖలో పేర్కొన్న అంశాలను కూడా రహస్యంగా ఉంచారని ఆయన అన్నారు. ఈ నెల 3 న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీకి వెళ్లిన యుఎస్పిసి, జాక్టో ప్రతినిధులు ఎన్సీటిఈ సెక్రటరీ షేర్వాతో సమావేశం అయినప్పుడు వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పనిచేస్తున్న పాఠశాలల స్థాయిలో మార్పు లేనప్పుడు పదోన్నతులకు టెట్ అవసరం లేదని వివరణ ఇస్తూ ఇదే వివరణతో ఏప్రిల్ 8 న ఎన్సీటిఈ నుండి తెలంగాణ విద్యాశాఖ కమిషనర్‌కి వివరణ లేఖ పంపారనే విషయాన్ని వారు తెలిపారు. టెట్



గడువు కంటే ముందే కమిషనర్‌కి ఎన్సీటిఈ నుండి వివరణ లేఖ వచ్చినప్పటికీ ఆ విషయాన్ని వెల్లడించకుండా ఉపాధ్యాయులను మానసికాందోళనకు గురిచేసిన కమిషనర్ వైఖరిని ఖండిస్తున్నామన్నారు. విద్యాశాఖలో నెలకొన్న సమస్యలకు కమిషనర్ నిర్లక్ష్య ధోరణి కారణమన్నారు. ఎన్నికలు ముగిసేలోగా ఎన్సీటిఈ నుండి మరికొన్ని అంశాలపై వివరణ తీసుకుని ఎన్నికలు ముగిసిన వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా పూర్వ అధ్యక్షులు చంద్రారెడ్డి , సత్యనారాయణ, నాయకులు యం.రవీందర్, ఎస్. సుధాకర్, జి.వెంకట్ కిరణ్, సభ్యులు టీ.శ్రీనివాస్ రెడ్డి, ఎస్.వెంకటేశం, సి హెచ్ కష్ణ, ఎం.సక్రియ, ఎం.డి.మహేబూబ్ పాషా, సి. హెచ్. రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు...

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం

తొగుట సిఐ లతీఫ్

నవతెలంగాణ-తొగుట



ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధమని తొగుట సిఐ లతీఫ్ అన్నారు. గురువారం తొగుట సిఐ లతీఫ్, ఎస్ఐ బి. లింగం, పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలతో తొగుట మండల కేంద్రం, వెంకట్రావుపేట, ఘన పూర్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇన్సి డెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వ హించడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలి పారు. ఎన్నికల కు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ చేయాలని సూచించారు. భార త ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశ పెట్టిన సీ-విజిల్ (సివిఐజిఐఎల్) యాప్ ఎన్నికల పోటీచేసే అభ్యర్థులు కానీ, అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తులు కానీ ఓటు వెయ్యమని ప్రజలను ఇబ్బం దులకు గురిచేసిన కాంప్లైట్ చేయాలన్నారు. డబ్బు ల ఆశ చూపి ప్రలోభ పెట్టినా, మద్యం, డబ్బులు ఓటర్లకు సరఫరా చేసిన ఎన్నికల నియమావళికి అనుగుణంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అల్లర్లు, గొడవలకు పాల్పడిన వెంటనే గ్రామాల ప్రజలు, యువకులు స్పందించి ఈ యాప్ మొబైల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని ఫోటోలు, వీడియోలు తీసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

నేడు మునిపల్లిలో బసవేశ్వర విగ్రహాష్కరణ

నవతెలంగాణ-మునిపల్లి

మండల కేంద్రమైన మునిపల్లిలో నూతనంగా నిర్మించిన విశ్వగురు మహాత్మా బసవేశ్వర విగ్రహాష్కరణ కార్యక్రమాన్ని నేడు(శుక్రవారం) నిర్వహిస్తున్నట్లు వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సద్గురు 108 సోమలింగ శివాచార్య మహాస్వామి సంస్థాన్ మఠం బిచ్కుంద, శ్రీశ్రీశ్రీ వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ బర్దిపూర్, శ్రీశ్రీశ్రీ బసవలింగ అవదూత మహారాజ్ మల్లన్న గట్టు, శ్రీశ్రీశ్రీ 108 శివయోగి శివాచార్య మహాస్వామి కోటిబిల్వేశ్వరి మఠం తంగడపల్లి, శ్రీశ్రీశ్రీ డాక్టర్ మఠం రాచయ్య స్వామి రాజయోగి పీఠం, రంజోల్? తదితరులు హాజరవుతున్నారన్నారు. ఈకార్యక్రమానికి వీరశైవ లింగాయత్‌లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని ఊట్ల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ వెంకట్‌రామ్ రెడ్డి బృందం క్రిష్ణ, శ్రీకాంత్, ప్రవీణ్ బీఆర్ఎస్‌కి రాజీనామా చేసి పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు జిన్నారం ఎంపీపీ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, వడ్డేకృష్ణ, ఊట్ల మాజీ సర్పంచ్ జింకల శివరాజ్‌ల నేతృత్వంలో వెంకట్రాం రెడ్డి బృందం కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, గడ్డం శ్రీశైలం, గడ్డపోతారం ఎంపీటీసీ జనాభాయి, మాజీ ఉపసర్పంచ్ ఉప సర్పంచ్ రవి, జిన్నారం మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంగు రాజు, మహేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీరప్ప బస్తి, చర్చి బస్తిలో బీర్ఎస్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి మద్దత్తుగా మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొల్లారం అభివృద్ధి వెంకట్రామిరెడ్డి విజయంతోనే సాధ్యమని, కారు గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాల న్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్లర్లు వేణుపాల్ రెడ్డి, బాచుపల్లి జైపాల్ రెడ్డి,ప్రభు, పుండరికం, విజయ్, గంగాధర్, సురేష్, అంజి,రాజు, శ్రీనివాస్, రాంబాబు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుల ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-పుల్కల్

మండల కేంద్రమైన పుల్కల్‌లో కాంగ్రెస్ శ్రేణులు గురువారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను గెలిపించాలని కోరుతూ కరపత్రాలు.. బ్యాలెట్ నమూనాతో ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి.. కేంద్రంలో కూడా అధికారంలోకి వస్తే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కాబట్టి సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని భొజ్యానాయక్‌తాండా, టోప్యనాయక్‌తాండాలో బీజేపీ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అత్యధిక మెజార్టీతో జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బి.బి పాటిల్‌ను గెలిపించాలని కోరారు. భోజ్యా నాయక్‌తాండాలో పలువురు యువకులు పార్టీలో చేరగా.. వారికి కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జునేగావ్ ఎంపిటిసి విజేందర్ రెడ్డి, నాయకులు బస్వరాజ్ పాటిల్, సంతోష్ పాటిల్,సుభాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

9,15,16,17,18 వార్డుల్లో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-జోగిపేట

ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో గురువారం సాయంత్రం బీఆర్ఎస్ శ్రేణులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గాలి అనిల్ కుమార్‌ను గెలిపించాలనీ జోగిపేట్‌లోని 9 ,15,16,17, 18 వ వార్డు ల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆదేశానుసారం ప్రచారం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జిన్నారంలో కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరా జ్‌కు మద్దతుగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్. జిన్నారం ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్, గడ్డపోతారం ఎంపీటీసీ జనాభాయ్, యువ నేతలు నరేందర్ గౌడ్, కోరబోయిన నరేష్ నేతృతంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కొనసాగిస్తున్న సంక్షేవ, 60 రోజుల్లో చేపట్టే అభివృద్ధి గురించి ఓటర్లకు వివరిసూ నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎనగండ్ల నరేందర్, నారబోయిన శ్రీనివాస్, జిన్నారం మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్, మేదర్ శంకరయ్య, కోటేష్ గౌడ్, రాళ్లకత్వ వినోద్, పుట్టి మహేష్, పుట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష మెజార్టీ సాధనే బీఆర్ఎస్ లక్ష్యం

కాంగ్రెస్ వి గ్యారంటీలు కావు... మోసాలు : కత్తి కార్తిక గౌడ్

నవతెలంగాణ-దుబ్బాక

రాష్ట్రంలో కాంగ్రెస్ అమలు చేస్తున్నవి '6 గ్యారంటీలు కావని అవి మోసాలు' అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్, బీజేపీలను నమ్మే పరిస్థితి లేదన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామారెడ్డికి లక్ష మెజార్టీ సాధించడమే లక్ష్యంగా ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. గురువారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట 7, 8, 9 వార్డుల్లో కౌన్సిలర్లు దివిటి కనకయ్య, దుబ్బాక బాలకష్ణ గౌడ్, బత్తుల స్వామి, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యురాలు పెంటమ్మలతో కలిసి కార్తీక గౌడ్ ప్రచారాన్ని నిర్వహించారు.ఈ ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు కొన్నేటి సుధాకర్, మల్లేశం, విష్ణువర్ధన్ రెడ్డి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఆర్య

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామ పంచాయతీ ఆవరణలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డీఆర్డీఓ జయదేవ్ ఆర్య గురువారం పరిశీలించారు. వర్క్ సైట్ ఫెసిలిటీస్ ను,షెడ్ నెట్, త్రాగు నీరు, మెడికల్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ లను ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు.అనంతరం నర్సరీని విజిట్ చేశారు. నర్సరీ కూడా చాలా బాగుందని కితాబు ఇచ్చారు.పనుల బాధ్యతల పట్ల పంచాయతీ కార్యదర్శి వి.చంద్రకళ, టీఏ.కొండల్ రెడ్డి, ఎఫ్.నర్సింగరావు లను అభినందించారు.

ఓటు హక్కును వినియోగించుకుంటే ఉచిత ఓపి

- డాక్టర్ దాసరి శ్రావణ్ కుమార్


నవతెలంగాణ-మిరుదొడ్డి

పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ దాసరి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతి ఒక్కరికి తమ ఆసుపత్రిలో ఈ నేల 13 నుండి 20 వరకు ఉచితంగా ఓపి చూడబడునని సిద్దిపేట పట్టణంలోని ప్రైమ్ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు చెందిన డాక్టర్ దాసరి శ్రావణ్ కుమార్ తెలిపారు. ప్రజాస్వామ్యన్ని కాపాడాలనే సంకల్పంతోనే తన వంతు కృషి గా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్

నవతెలంగాణ-మద్దూరు



అకాల వడగండ్ల వర్షాలకు వరి, మామిడి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని. బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ కోరారు. మండలంలోని గాగిలాపూర్ గ్రామంలో అకాల వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన వరి పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వడగండ్ల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లు కష్టవేణి చంద్రమౌళి, మాజీ ఉపసర్పంచ్ మేక మాధవి గోపాల్, పిఎసిఎస్ డైరెక్టర్ మేక మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు చెవిటి మహేష్, నాయకులు పుప్పాల కనకయ్య, ఉమామహేశ్వర్ మహేష్, పాల్గొన్నారు

బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-సిద్దిపేట

బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని ఓటు వేసి గెలిపించాలని వార్డు కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గురువారం వార్డులో ఇల్లు ఇల్లు తిరుగుతూ కారు గుర్తుకే ఓటేయాలని, వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. నమూనా ఈవీఎంను చూపెడుతూ కారు గుర్తుకు ఎలా ఓటు వేయాలో వివరించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటను, ఇక్కడి ప్రజలను అభివృద్ధి చేయడానికి కృషి చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దయాకర్, అత్తిలి కష్ణ, వడ్డేపల్లి సూర్యనారాయణ, ప్రకాష్, బాల్ రాజు, చంద్రశేఖర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ముదిరాజు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. గురువారం నంగునూరు మండలం రాజగోపాల్ పేట, ముండ్రాయి, నంగునూరు గ్రామాల్లో ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు ఆరు గ్యారెంటీల లొంగకుండా కారు గుర్తును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘం నాయకులు గట్టు శ్రీనివాస్, అడ్వకేట్ పోతిరెడ్డి పరుశురాములు,రాజేందర్, పిల్లి రవి, కొండిల్ల రాజు, అప్పేసు నర్సింలు, గౌర బోయిన స్వామి, భీమరి కనకరాజు, సొప్పరి ఎల్లదాస్, కొలకాని సంపత్, ఆయా గ్రామాల అధ్యక్షులు, పాలక వర్గ సభ్యులు, ముదిరాజులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

మెదక్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గజ్వేల్ మండలం అనంతరావుపల్లిలో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ మండల జెడ్పిటిసి పంగ మల్లేశం కూలీలను కలిసి ఓట్లను అభ్యర్థించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు తప్ప ఇప్పుడు ఉన్న ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగిన పనులే కానీ ఈ నాలుగు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒరగబెట్టింది ఏం లేదన్నారు.. వెంకట్రామిరెడ్డికి ఈనెల 13న జరిగే ఎన్నికల్లో సీరియల్ నెంబర్ 4 కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా అధ్యక్షులు బైరం శివకుమార్, మాజీ సర్పంచ్ దానమైన కొమురయ్య యాదవ్ ,ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్లు రజనీకాంత్, దానమైన రామస్వామి యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు బైరం స్వామి, బిఆర్ఎస్ నాయకులు గడ్డ బాలగయ్య, గద్ద ఎల్లయ్య,గద్ద స్వామి , శ్రీకాంత్, గద్ద చిన్నస్వామి, దవనమైన వేణు యాదవ్, సింగర్ ఎల్లం బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

18వ వార్డులో పప్రచారం..

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామ్ రెడ్డిని గెలిపించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నీతి చిన్న రాజమౌళి కోరారు. గురువారం 18వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలు అన్ని వార్డుల్లో ప్రచారం జోరుగా జరుగుతుందన్నారు. గజ్వేల్ పట్టణంలో వెంకట్రామిరెడ్డికి భారీ మెజార్టీ తీసుకొస్తామని ఆయన అన్నారు. బీజేపీని ప్రజలు నమ్మరని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను గాలికి వదిలిందని ఒక బస్సు ప్రయాణంతోనే ముందుకు వెళుతుందని ఆయన విమర్శించారు.

నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మావురం రాజు అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. కేసీఆర్ పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల రిజర్వేషన్లను తొలగిస్తుందన్నారు మెదక్ జిల్లాపై గులాబీ జెండా ఎగురవేస్తామని దీమా వ్యక్తం చేశారు

నవతెలంగాణ-మిరుదొడ్డి

మెదక్ ఎంపీ ఎన్నికల్లో మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డి విజయం ఖాయం అని రాజేందర్ మిరుదొడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అన్నారు. ఆయన విజయాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ బిజెపి వాళ్ళ ఫేక్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బిజెపి వాళ్లకు ఫేక్ ప్రచారం తప్ప ప్రజలకు మంచి చేసే ఆలోచన లేదన్నారు ఇకముందు కూడా ఇంకా అసత్య ప్రచారాలు చేస్తారని రఘునందన్ రావు అబద్ధాలు తప్ప ఆయనకు ప్రజలకు మంచి చేసే పని చేతకాదు అని అన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

మండల పరిధిలోని రగోత్తంపల్లి గ్రామంలో గురువారం బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు.ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆకారం ఎంపీటీసీ పోలబోయిన లక్ష్మి నారాగౌడ్ ఆధ్వర్యంలో గడప గడపకు కేసీఆర్ చేసిన సంక్షేమ, అభివద్ధి పనులను వివరించారు. బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, బూత్ అధ్యక్షుడు దేవిరెడ్డి,పిట్ల మహేష్,చింతల చంద్రం, నల్ల రాజిరెడ్డి, కాస్తి నర్సింలు, చిర్ర ఎల్లం, ఎస్. రాజిరెడ్డి, మోహన్ రెడ్డి ఉన్నారు.